
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 47 | ది.25-4-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## హరీశ్ రావు రాజీనామా పత్రాన్ని జేబులో సిద్ధంగా పెట్టుకోవాలి..
## ఆ తర్వాత నీ సంగతి తేలుస్తా: రేవంత్ రెడ్డి

- రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా...
- పంద్రాగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ
- అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీ స్టూడియోల్లో కూర్చొని గంటలపాటు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శ



**హైదరాబాద్,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని జేబులో సిద్ధంగా పెట్టుకోవాలని... ఎందుకంటే పంద్రాగస్ట్ లోగా తాము రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాదిరిగా హరీశ్ రావు మాట తప్పవద్దని సూచించారు. వరంగల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్ రావు సవాల్ చేశారని, అందుకే రాజీనామా పత్రం సిద్ధం చేసుకోవాలన్నారు. రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా... పంద్రాగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా... నీ సంగతి తేలుస్తానని హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీ స్టూడియోల్లో కూర్చొని గంటలపాటు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. వరంగల్ అంటే దేశానికి తలమానికమైన పీవీ, కాళోజీ, జయశంకర్ సార్ గుర్తుకు వస్తారన్నారు. హైదరాబాద్ మాదిరి వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని... విమానాశ్రయం నిర్మిస్తామని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వీర్యమైందని... వీసీతో పాటు బోధనాసిబ్బందిని నియమిస్తామన్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అద్భుతమైతే కనుక తనతో చర్చకు సిద్ధం కావాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే కాళేశ్వరంపై చర్చకు రావాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే నాయకులు కావాలని వ్యాఖ్యానించారు. ఎంపీ టిక్కెట్ కోసం కడియం శ్రీహరి తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఆయన వద్దకే కాంగ్రెస్ నేతలు వెళ్లారన్నారు. లక్ష కోట్లు కాళేశ్వరం కట్టారని.. కానీ మేడిగడ్డ మేడిపండు అయింది... సుందిళ్ల సున్నా అయిందని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే: సీఎం జగన్

- ఉత్తరాంధ్రలో వైసీపీ మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- టెక్కలి నియోజకవర్గం అక్కవరంలో సభ
- పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు అని అభివర్ణించిన సీఎం జగన్
- కూటమి మోసాలకు చెంప చెళ్లుమనిపించేలా జవాబు చెప్పాలని పిలుపు



**టెక్కలి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** సీఎం జగన్ ఇవాళ టెక్కలి నియోజక వర్గం అక్కవరంలో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సాయంత్రం వేళ అక్కవరంలో సిక్కోలు సింహాలు కనిపిస్తున్నాయని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు అని అభివర్ణించారు. ఈసారి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు గెలవాల్సిందే అని సమర శంఖం పూరించారు. డబుల్ సెంచరీ సాధించేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. రేపటి ఎన్నికల్లో జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయి... చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముంగిపేనని అన్నారు. ఈ ఐదేళ్లలో మీకు మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలవండి... కూటమి మోసాలకు చెంప చెళ్లుమనిపించేలా ఓటుతో జవాబు చెప్పండి అని సీఎం జగన్ పిలుపునిచ్చారు. "ఎన్నికలు కాగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసే చంద్రబాబు సంస్కృతిని గతంలో చూశాం. కానీ మేనిఫెస్టోను ఒక బైబిల్ గా, ఒక ఖురాన్ గా, ఒక భగవద్గీతగా భావిస్తూ ఏవైతే హామీలు ఇచ్చామో అందులో 99 శాతం నెరవేర్చామని సగర్వంగా చెబుతున్నాను. చంద్రబాబు పరిస్థితి చూస్తే అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకుని దిగజారిపోయారు. నాలుగు మంచి పనులు చేశానని చెప్పుకోలేని చంద్రబాబు రోజూ నన్ను తిట్టడం, తిట్టించడమే పనిగా పెట్టుకున్నాడు. వాళ్ల చానళ్లు, వాళ్ల పత్రికల్లో అదో ఘనకార్యం అన్నట్టుగా చూపిస్తారు. ఇది గొప్ప రాజకీయం అవుతుందా? అధికారం కోసం ఇప్పుడు కూటమి కట్టి వస్తున్నారు. ఇలాంటి వారికి అధికారం ఇవ్వడం అంటే అర్థం ఏమిటి? అందమైన వాగ్దానాలు చేసి, ఐదేళ్ల పాటు వంచించడానికి, ప్రజలను లూటీ చేసిదోచుకున్నది పంచుకోవడానికి వీళ్లకు అధికారం కావాలట!" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు.

## వారికి ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లే

- విలేఖరుల సమావేశంలో ఎఐసిసి పరిశీలకులు మనోజ్ చౌహాన్
- విజయవాడ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా నామినేషన్ చేసిన వల్లూరు భార్గవ్, అసెంబ్లీ అభ్యర్థులు
- 25న విజయవాడ తూర్పునియోజకవర్గం రాణిగారితోటలో పిసిసి చీఫ్ వైయస్ షర్మిలారెడ్డి ఎన్నికల ప్రచార సభ

**విజయవాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** మే 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలల్లో ఆ మూడుపార్టీలకు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లేనని ఎఐసిసి పరిశీలకులు (ఎపి) మనోజ్ చౌహాన్ అన్నారు. ఈ రోజు విజయవాడ ఆంధ్రరత్నభవన్ లో జరిగిన విలేఖరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయనతో పాటు ఏ ఐ సి సి మీడియా కోఆర్డినేటర్స్ అనిల్ కుమార్ మరియు సయ్యద్ రఫీల సారథ్యంలో విలేకరుల సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రత్యేక హెరీదా రాష్ట్రానికి

- 2లో



## మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు

- ఆడబిడ్డలను సొంతకాళ్ళపై నిలబెట్టాలన్నదే నా ధ్యేయం
- నేనెప్పుడూ మహిళల పక్షపాతినే
- నాకు కూతుర్లు లేరు...మీరే నా ఇంటి ఆడ బిడ్డలు...అక్కచెల్లెమ్మలు
- పెద్దకొడుకులా ప్రతి కుటుంబానికి సేవ చేస్తా
- జగన్ పాలనలో పంచదార కూడా చేదయ్యింది
- జగన్ సృష్టించిన సంక్షోభాన్ని సంపద సృష్టితో అధికమిస్తాం
- శ్రీకాకుళం మహిళా సదస్సులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**శ్రీకాకుళం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** తనకు సొంత ఆడబిడ్డలు లేరని రాష్ట్రం లోని మహిళలే తన ఇంటి ఆడబిడ్డలు.. అక్కచెల్లెమ్మలు అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఆడబిడ్డను సొంత కాళ్లపై నిలబెట్టాలన్నదే తన ధ్యేయమన్నారు. ఎప్పుడూ మహిళల పక్షపాతిగానే ఉంటానని స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో బుధవారం నిర్వహించిన మహిళా సదస్సులో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "ధర్మాన ప్రసాదరావు పేరులోనే అధర్మం ఉంది. ఇచ్చిన మాట మీద నిలబడని వ్యక్తి. టీడీపీ తరపున ఎంపీగా పోటీ చేసిన రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ను గెలిపించాలి.

**మీ సాధికారతే నా ధ్యేయం..** నేనెప్పుడూ కూడా మహిళా పక్షపా తినే. టీడీపీ మీ అందరికీ పుట్టినిల్లు. ఏ కష్టమొచ్చినా మాకు చెప్పుకునే స్వేచ్ఛ మీకు ఉంది. మీ సంక్షేమం, అభివృద్ధి, మీ సాధికారతే నా ధ్యేయం.

**జగన్ పాలనలో ఆదాయం కంటే ఖర్చులు..అప్పులే ఎక్కువ..** ఆడబిడ్డలు ఆదాయాన్ని పెంచుకునే విధంగా చేశాం. ఐదేళ్లుగా ఆడబిడ్డలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అందుకే మీకు అండగా నేనున్నానని భరోసా ఇవ్వడానికి ఈరోజు మీ పెద్ద కొడుకుగా ఇక్కడికి వచ్చాను. ఐదేళ్లుగా మీ జీవితాలు తలకిందులయ్యాయి. జగన్ చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా పోయింది. నా ఆడబిడ్డల జీవితాలతో చెలగాటమాడిన జగన్మోహన్ రెడ్డి ఒక సైకో. ఈ ప్రభుత్వంలో ఆదాయం కంటే ఖర్చులు, అప్పులే ఎక్కువ పెరిగా యి. దానికి కారణం ఒక అసమర్థుడి పరిపాలన. జగన్ పాలనలో నిత్యం మోసాలు, అరాచకాలతో రాష్ట్ర నిండిపోయిందన్నారు

**ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకూడదు..** టీడీపీ హయాంలో మహిళల పేరుమీద ఇళ్లు కట్టించి ఇచ్చాం. తాగుడుకు బానిసై ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకుండా ఉండాలని మీ పేరుపై కట్టించాం. మహిళల్లో అక్షరాస్యత పెంచాం. బిడ్డలను చదివించి మంచి ఉద్యోగాలలో స్థిరపడేలా చేశారంటే దానికి తెలుగుదేశం పార్టీ. ఉన్నత స్థితిలో ఉన్న మహిళలను చూస్తే నాకు గర్వంగా ఉంటుంది. ఓటుకు ఇంకా 18 రోజులే ఉంది. మీరు వేసే ఓటుతో జగన్ రెడ్డిని బంగాళఖాతంలో కలపాలి. ఒక్కప్పుడు బియ్యం కేజీ రూ.40 ఉంటే ఇప్పుడు రూ.60కి పెరిగింది. కందిపప్పు గతంలో రూ.87 ఉంటే ఇప్పుడు రూ.160, చింతపండు రూ.122 ఇప్పుడు రూ.240కి పెంచారు. వంటనూనె రూ.60 ఇప్పుడు రూ.120, పంచదార కూడా ఈ ప్రభుత్వంలో చేదైపోయింది. గ్యాస్ సిలిండర్ గతంలో రూ.726 ఇప్పుడు రూ.1175 కు పెరిగింది. రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది. చెప్పుకుంటూ పోతే అన్నింటి మీద రెట్టింపు భారం పడిందన్నారు.

**మద్య నిషేధం చేస్తానని రేట్లు పెంచారు..** సంపూర్ణ మద్య నిషేధం చేస్తానని చెప్పి రేట్లు పెంచాడు. ఒకప్పుడు క్వార్టర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 చేశారు. నాశిరక మద్యం వల్ల లివర్లు పాడవుతున్నాయి. గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రం సర్వనాశనమైంది. ఒక్కసారి గంజాయికి అలవాటయితే మీ బిడ్డలు మీ చేతల్లో ఉండరు. నిత్యావసర సరుకులు కావాలంటే కరెంటుతోనే పని అందుకే కరెంటు ఛార్జీలు పెంచి వాటి బిల్లు కూడా మీ మీద వేస్తారు. అమ్మఒడి ఇస్తున్నానని చెప్తున్నాడు మొదటి సంవత్సరం రూ.15 వేలు అని చెప్పాడు తర్వాత ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తానని చెప్పి ఇప్పుడు రూ.13 వేలకు కుదించారు. టీడీపీ ప్రభుత్వంలో తల్లికివందనం ద్వారా ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇచ్చే బాధ్యత నాది.

**మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు ..** 'మహాశక్తి' పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు తీసుకువచ్చా. ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తాం.

**2 సెంట్లలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది..** సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచాలి. పెంచిన ఆదాయాన్ని పేదవాళ్ల కోసం ఖర్చు పెట్టాలి. సెంటు పట్టాలను రద్దు

- 7లో


కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గరల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..
2 MLT :
P. Sravanthi - 881
V. Santhosh - 859
P. Swaroopa - 835
2 MPHW :
G. Holy Rani - 932
G. Reshma - 931
B. Neelima - 921
Annapurna - 917
1 MLT :
P. Jyostna Nagadevi - 465
M. Anuswetha - 450
G. Swapna - 443
1 MPHW :
G. Neha - 449
B. Anjali Deepika - 418
Sk. Karishma - 413
V. Sukanya - 411
బి.బాలాజీ
M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి
M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన
B.Sc., computer
ప్రిన్సిపాల్
బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051


## ఐ ఎఫ్ ఎస్ అధికారికి రాష్ట్రపతి మెడల్స్
## బెజవాడ సివిల్ సర్వీస్ అధికారికి మెడల్స్



**అమరావతి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** సివిల్ సర్వీస్ అధికారైన ఎండి అబ్దుల్ రావూఫ్ దేశంలోనే అత్యుత్తమ పథకాన్ని సొంతం చేసుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా ఆయన బంగారు పథకాన్ని అందుకున్నారు. శిక్షణ కాలంలో తన ప్రతిభను కనబరిచినందుకు అబ్దుల్ కు ఈ ఖ్యాతి దక్కింది. విజయవాడకు చెందిన సివిల్ సర్వీస్ అధికారికి బంగారు పథకం లభించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. 24 ఏప్రిల్ 2024న డెహ్రాడూన్‌లో ఇందిరా గాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ ద్వారా ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (IFS) ఆఫీసర్స్ 2022 బ్యాచ్ కాన్వకేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గౌరవ అతిథిగా ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మిత్ సింగ్ హాజరయ్యారు. భారత రాష్ట్రపతి కాన్వొకేషన్ ప్రసంగాన్ని అందించారు. IFS ప్రొబేషనర్లకు అవార్డులు , బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కేడర్‌పై ఆధారపడిన విజయవాడకు చెందిన ఎండీ అబ్దుల్ రవూఫ్ వృత్తిపరమైన శిక్షణా కోర్సులో అత్యధిక మొత్తం మార్కులను సాధించడంలో అత్యుత్తమ విజయాన్ని సాధించినందుకు ఆల్ రౌండ్ అత్యుత్తమ పనితీరు పతకాన్ని అందుకున్నారు. 2022 IFS బ్యాచ్ ఉద్యోగ శిక్షణ కోసం మే 2024 మొదటి వారంలో వారి సంబంధిత రాష్ట్ర కేడర్‌లలో చేరడానికి సిద్ధంగా ఉంది, ఆ తర్వాత స్వతంత్ర ఛార్జ్ పోస్టింగ్‌లు ఉంటాయి.


ఆహ్వానము

షేక్ గయాసుద్దీన్ (ఐజా)
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి, ఐజా గ్రూప్ చైర్మన్
విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ షేక్ గయాసుద్దీన్ (ఐజా) గారి నామినేషన్ ర్యాలీ 25-4 -20 24వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు సాయిరాం థియేటర్ వద్ద నుంచి ప్రారంభం అవుతుంది. నామినేషన్ ర్యాలీ అక్కడి నుండి చిట్టి నగర్ సెంటర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్ మీదుగా పశ్చిమ వీఆర్వో కార్యాలయం వరకు జరుగుతుంది. కావున ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.
ఇట్లు
షేక్ గయాసుద్దీన్ (ఐజా)
ఇండిపెండెంట్ అభ్యర్థి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం

# భారీ జన సందోహంతో ఎంపీ అభ్యర్థి ఉదయ్ నామినేషన్

● కూటమికే ప్రజలు పట్టం ● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జనసేనాని పవన్








**కాకినాడ, ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** భారీ జన సందోహంతో కాకినాడ జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తమ నామినేషన్ను దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షంగా హాజరై నిలిచారు. బుధవారం ఉదయం కాకినాడ జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ వేసే నిమిత్తం విద్యుత్ నగర్లో ఉన్న తన కార్యాలయం నుండి భారీ జన సందోహంతో ర్యాలీగా బయలుదేరారు. మేళ తాళాలు, కొమ్ము డాన్సులు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశారు. ర్యాలీ విద్యుత్ నగర్, ఇంజనీరింగ్ కళాశాల, మెయిన్ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంకి చేరుకోవాల్సి ఉంది. మెయిన్ రోడ్డు దగ్గరకి ర్యాలీ హాజరయ్యే సమయానికి జనసేనాని పవన్ కళ్యాణ్ తోడయ్యారు. అక్కడి నుంచి భారీ ఎత్తున జన సమీకరణతో మెయిన్ రోడ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుంది. అనంతరం అక్కడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తమ నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం నామినేషన్ దాఖలు చేసి తిరిగివచ్చి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల బాగు కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీలు జతకట్టాయని ఇది తమ కోసమేనని ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా జనసేన తరపున ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారని ఆయన చెప్పారు. ఆయన చిన్న స్థాయి నుంచి వ్యాపారవేత్తగా ఎదిగారని ఆ విధంగానే కాకినాడ పార్లమెంటు అభివృద్ధి పదంలో ముందు ఉంచుతారని నమ్ముతున్నానన్నారు. ఒకప్పుడు కాకినాడలో ప్రశాంత వాతావరణంగా ఉండేదని ప్రస్తుతం గంజాయి, మాఫియాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ బారి నుండి కాపాడాలని జనసేన, బీజేపీ, టీడీపీ కూటమికి పట్టం కట్టాలని కోరారు. ఈ ర్యాలీలో కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థి వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), తోట సుధీర్, బుర్ర కృష్ణంరాజు, బోళ్ళ కృష్ణ మోహన్, ఉండవల్లి వీర్రాజు, టీవీ రామారావు, వరుపుల తమ్మయ్య బాబు తదితర కార్యకర్తలు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మునిపెడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



**కృత్తివెన్ను,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై బుధవారం ఉదయం 5,30 కి గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ నుండి వివాహానికై నరసాపురం వెళుతున్న పెండ్లి కూతురు ప్రయాణించేకారు, దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైంది. మునిపెడ గ్రామంలో మిలేష్ కంపెనీకి దగ్గరలో ఒక లారీ జాతీయ రహదారిపై ఒక గేదెను ఢీ కొట్టడం జరిగింది. లారీ గేదెను ఢీకొట్టగానే ఆ రోడ్డుపై ఆ గేదె మిగతజీవిగా మారింది. విజయవాడ నుంచి నరసాపురం వివాహానికై ప్రయాణించే కారు రోడ్డుపై విగతజీవిగా పడి ఉన్న గేదెను తప్పించబోయే క్రమంలో ఆ గెదెను ఢీ కొట్టి అదుపుతప్పి మూడు పల్టీలు కొట్టి రహదారికి ప్రక్కనున్న బోధిలో పడిపోయింది. దురదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న పెండ్లి కూతురు యొక్క తల్లి అక్కడికక్కడే మృతి చెందింది పెండ్లి కూతురు ప్రాణాలతో బయటపడింది. పెండ్లి కూతురుతో పాటు ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కృత్తివెన్ను ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలాన్ని తన సిబ్బందితో పరిశీలించరు క్షతగాత్రులను హుటాహుటిన 108 లో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు . అయితే రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశం కృత్తివెన్ను మరియు బంటుమిల్లిపోలీస్ స్టేషన్ ల సరిహద్దు నందు సంభవించుటచే కొంచెం సేపు ఎవరు ఆ కేసును నమోదు చేయాలో అర్థం కాని పరిస్థితి చివరికి రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలం బంటుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనికి వస్తుందని గ్రహించిన బంటుమిల్లి ఎస్ఐ వాసు కేసును నమోదు చేసి పరిశీలిస్తున్నట్లు సమాచారం ఇవ్వటం జరిగింది. ఎన్నో ఆశలతో, వివాహ జీవితంలోకి అడుగుపెడదామనే ఆ పెండ్లి కూతురు యొక్క ఆనంద క్షణాలు భయానక, రోదన క్షణాలయ్యాయి.మరో కొద్ది గంటల్లో వరుడితో మూడు ముళ్ళు వేయించుకుని, అతని చేతిలో చేయి వేసి ఏడు అడుగులు నడిచి తన శ్రేయోభిలాషులతో, బంధుమిత్రాదులతో గడిపే ఆనంద క్షణాలు ఒక్కసారిగా ఆవిరైపోయాయి. , తాను కూడా గాయాలపాలై,లేవలేని స్థితిలో చనిపోయిన తన తల్లిని అలానే చూస్తూ దీనవదనంతో కన్నీళ్లు కారుస్తున్న ఆ పెళ్లికూతురును చూసిన స్థానికుల యొక్క గుండెలు వేదనతో బరువెక్కాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించిన కృత్తివెన్ను ఎస్ఐ మరియు కేసును నమోదు చేసి పరిశీలిస్తున్న బంటుమిల్లి ఎస్ఐ లు నిర్లక్ష్యంగా వాహనాలను నడుప వద్దనీ,మితిమీరిన వేగంతో వాహనాలు ప్రయాణించరాదని, కారులో ప్రయాణిస్తున్న వారు సీట్ బెల్ట్ ఖచ్చితంగా పెట్టుకోవాలని, ద్విచక్ర వాహన చోదకులు ఖచ్చితంగా చిరస్త్రాణం ధరించాలని సూచించారు.

# అట్టహాసంగా పరమట శ్యామ్ కుమార్ నామినేషన్



**అమలాపురం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పరమట శ్యామ్ కుమార్ బుధవారం నామనేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఆయిన సమనస గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. 29 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ లో ఉంటూ 2004, నుండి ఇప్పటికి వరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ ప్రయత్నం చేస్తున్నారు శ్యామ్ కుమార్.ప్రతి సారి పార్టీ మీకు న్యాయం చేస్తుంది అంటూ బుజ్జగిస్తూ వచ్చింది.2024 కచ్చితంగా పార్టీ టికెట్ వస్తుంది అని ఎదురు చూశారు. శ్యామ్ కుమార్ వర్గీయులు,2024లో కూడా మళ్లీ టికెట్ దక్కకపోవ దంతో నిరుత్సాహ పడ్డారు.చంద్రబాబు పార్టీలో ఉన్న అసంతృప్తులను పార్టీ టికెట్ కేటాయించిన అభ్యర్థులు కలుపుకుని పని చేయాలని ఆదేశించిన 29 సంవత్సరాలు నుండి ఒకే పార్టీ ఉంటూ సీనియర్ నాయకుడుగా ఉన్న శ్యామ్ కుమార్ కలుపునే విషయంలో టీడీపీ అభ్యర్థి ఆనందరావు మొగ్గు చూపలేదు.పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తే పార్టీ అన్యాయం చేసింది అంటూ శ్యామ్ కుమార్ వర్గీయుల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని ఒత్తిడి తెచ్చారు. బుధవారం సమనస నుండి భారీ ఎత్తున ర్యాలీతో నామనేషన్ దాఖలు చేశారు. పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో శ్యామ్ కుమార్ కి మద్దతుదారులు తరలివచ్చారు.ఒక్కఅవకాశం ఇవ్వండి అమలాపురం నియోజకవర్గని అభివృద్ధిబాటలో నడిపిస్తా,అవినీతి లేని పాలన చేస్తా అంటూ శ్యామ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగోలు పెద్దకాపు,యల్ల జగ్గారావు,నల్లా ఏస-ంబాబు,బుడ్డిగా శ్రీ ను,శివగంగ శ్రీను తోత్తరమూడి సాయి తదితరులు పాల్గొన్నారు.

# వారికి ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లే

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువస్తామని మొదటిసంతకం ప్రత్యేక హెూదా ఫైల్ పైనే ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అందరుసహకరించి పార్టీకి విజయాన్ని చేకూర్చాలని ప్రజలను కోరారు. ఈ సమావేశానికి విజయవాడనగర పార్టీ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు అధ్యక్షత వహించారు. పార్లమెంటు అభ్యర్థి వల్లూరుభార్గవ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ విజయవంతంగా చేసిన భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయయాత్ర, ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి చేస్తున్న రాజకీయ పోరాటపటిమ నన్ను చైతన్యవంతుడ్ని చేసిందని అందుకే పార్టీలో చేరానని లోక్ సభ అభ్యర్థి గా నామినేషన్ వేశానని తెలిపారు. మాతోపాటు ఏడు నియోజక వర్గాల పార్టీ అభ్యర్థులను కూడా సహకరించి విజయంచేకూర్చపెట్టాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో లోక్ సభ అభ్యర్థి మరియు శాసనసభ అభ్యర్థులను మీడియాకు పరిచయం చేశారు.ఈ సమావేశానికి పార్టీ ఉపాధ్యక్షులు వి. గుర్నాథం, ఎఐసిసి సభ్యులు మేడా సురేష్, అన్సారి, పి నాంచారయ్య, బేగ్, జోసఫ్, ఇండియా కూటమిలోని భాగస్వాములైన సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# నందిగామలో కదం తొక్కిన వైసిపి దండు..

● అట్టహాసంగా మొండితోక నామినేషన్... ● నందిగామలో వైసిపి నేతలు,కార్యకర్తలతో నిండిపోయిన రోడ్లు.. ● ఎండను సైతం లెక్కచేయకుండా బారులు తీరిన వేలాది మంది మహిళలు.. ● మళ్ళీ జగనే రావాలంటూ నినాదాలు.. ● ప్రజా ప్రభుత్వం జగన్ తోనే సాధ్యం ● వైసిపి నేతలు.కేశినేని,మొండితోక సోదరులు






**నందిగామ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని),నందిగామ ఎంఎల్ఏ అభ్యర్థి మొండితోక జగన్మోహన్ రావు,ఎంఎల్సీ డాక్టర్ అరణ్ కుమార్ లు పేర్కొన్నారు. నందిగామ వైసిపి ఎంఎల్ఏ భ్యర్థిగా మొండితోక జగన్మోహనరావు నామినేషన్ సందర్భంగా వేలాది మంది వైసిపి నేతలు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల తో కలిసి ర్యాలీగా వెళ్ళి,నిబంధల ప్రకారం అర్డీఓ రవీంద్రబాబుకు నామినేషన్ దాఖలు చేశారు. నందిగామ పట్టణంలో ఎక్కడ చూసిన జనమే జనం అదే వైసిపి విజయానికి చిహ్నంలా అనిపించింది.కిక్కిరిసిన జన సముద్రంతో ఫ్యాన్ గాలి టాప్ గేర్ లో తిరిగిందనడంలో ఏమాత్రం సందేహం లేదు. అనంతరం నేతలు కేసినేని,మొండితోక మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో రాష్ట్రంలోని ప్రతిఒక్క కుటుంబానికి మేలు జరుగుతుందని వివరించారు.జగనన్న అధికారం చేపట్టాక రాష్ట్రం లో అనేక విపత్కర పరిస్థితులు ఎదురైనా నేనున్నానంటు అండగా నిలిచి కరోనాను తరికొట్టారు,అంతే కాకుండా నాడు-నేడు తో విద్యావ్యవస్థలో సములమైన మార్పులు తీసుకు వచ్చి పేదలకు అందని ద్రాక్షగా ఉన్న ఇంగ్లీషు చదువులు పేదవిద్యార్థుల ముంగిట నిబెట్టారని,రాష్ట్రంలో అర్హులైన వారందరికీ మెరుగైన కార్పోరేట్ వైద్యసేవలు అందించాలనే దృక్పధంతో 5లక్షలు ఉన్న అరోగ్యశ్రీ పధకాన్ని 25లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనని అన్నారు.గతంలో సంక్షేమ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సులు కావాలి ,వైసిపి ప్రభుత్వంలో కులం,మతం,వర్గం,పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఇంటి తలుపులు తడుతున్నాయంటే అది ఒక్క వైసిపి అందిస్తున్న పారదర్శన పాలనకు నిదర్శనమని కేశినేని నాని,మొండితోక అన్నారు.నందిగామ రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి చేశామని ,మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు..నామినేషన్ సందర్భంగా నియోజకవర్గం నుండి వచ్చిన నాయకులకు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు,రెట్టింపు ఉత్సహంతో గ్రామల్లో పని చేసి గతం కంటే ఎక్కువ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు మంగునూరి కొండారెడ్డి,కొవెలమూడి వెంకటనారయణ,మహ్మద్ మస్తాన్,బషీర్,చల్లా బ్రహ్మం,షేక్ జాఫర్,పఠాన్ సైదాఖాన్,కొమ్ము విజయరాజు, శివనాగేశ్వరావు, దుబాయి కరీముల్లా,కట్టప్ప,అమిన్,మున్నాభాయ్, సుబ్బారావు,న్యాయవాది పఠాన్ కరీముల్లా తదితరులు,వేల సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎస్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో అంబరానంటిన స్పార్క్ - 2024 సంబరాలు







**తిరుపతి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** స్థానిక కారకంబాడి మార్గం లోని ఎ స్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ టెక్నో కల్చరల వేడుకలు - "స్పార్క్ -2024" ఘనంగా రెండు రోజులు పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇన్ఫాంట్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రాజశేఖరన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావరణంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర సాధన , నైపుణ్య ఆశాక్యత, సృజనాత్మకత లాంటి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చవలయునని అభిప్రాయపడ్డారు. కళాశాల చైర్మన్ ఏ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ తమ విద్యార్థులు దేశ విదేశాలలో రాణించి ఎ స్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అభిలషించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా కాలేజీ 2023 వార్షిక రిపోర్ట్ ని వివరించారు. అధ్యాపకుల అవార్డ్స్, విద్యార్థులు సాధించిన పథకాలు,విజయాల్ని ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల ఇటు జేఎన్టీయూ పరిధిలోనే కాకుండా దేశ వ్యాప్తంగా టాప్ వంద కాలేజీల్లోకుడా చోటు దక్కించుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.ఈ వేడుకలు సందర్భంగా ఉత్తమ ప్రతిభావంతులకు బెస్ట్ ఔట్గోయింగ్ విద్యార్థి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు తమ ఆనందాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతిభా పురస్కారాలను పొందిన విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించారు .ఉత్తమ ప్రతిభావంతులకు 10,000/, నగదు , మెడల్ ను బహుకరించారు. ఈ నేషనల్ లెవెల్ టెక్నో కల్చరల్ ఫెస్ట్ కి రాష్ట్రం నలుమూలల నుండి 500మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ సాంకేతిక పోటీలు "పేపర్ ప్రెసెంటేషన్, పోస్టర్ ప్రెసెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, క్విజ్ ల లో "పాల్గొన్నారు. విజేతలకు ప్రైజెస్ మరియు ప్రశంసా పత్రములు బహూకరించారు. సాయంత్రం ప్రముఖ సినిమా హీరో విశాల్ విచ్చేసి విద్యార్థులను తన మాటలతో అలరించారు, తన కొత్త సినిమా " రత్నం" ఏప్రిల్ 26 విడుదల సందర్భంగా ఆ సినిమా విశేషాలను వివరించారు.విద్యార్థుల ఆటపాటలతో, కేరింతలతాయో, ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇన్ఫ్యూషన్ బాండ్, హైదరాబాద్ తో సంగీత విభావరి మరియు డీ జే నిర్వహించారు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ స్పార్క్ -2024 వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా స్టూడెంట్స్ అఫైర్స్ కమిటీ డీన్ డాక్టర్ వి మధురిమ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గురు మహేష్ వ్యవహరించగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గులకరాయితో హత్యాయత్నం చేశారంటూ జగన్ డ్రామా

● మంగళగిరిని నా సొంతం చేసుకుని అహర్నిశలు కష్టపడ్డా

● బాపనయ్య నగర్ రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్



**మంగళగిరి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో లబ్ధి కోసం గులకరాయితో తనను హత్యాయత్నం చేశారంటూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి బాపనయ్య నగర్-హుడా కాలనీలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 2019లో కోడికత్తితో జగన్ రెడ్డే పొడిపించుకుని సాన-ుభూతి డ్రామా ఆడారు. ఇప్పుడు గులకరాయి వేయించుకొని డ్రామా ఆడుతున్నారు. 2014లో తండ్రి శవాన్ని, 2019లో సొంత బాబాయి చంపి నెపం మాపై వేశారు. నేడు సునీతారెడ్డి బయటకు వచ్చి అసలు చెప్పడంతో జగన్నాటకం బయటపడింది. ఒకటో తేదీనే పెన్షన్ ఇవ్వకుండా 32 మంది వృద్ధులను చంపి శవరాజకీయం చేశారు. రూ.200 పెన్షన్ ను రూ.2వేలు చేసింది, రేపు కూటమి ప్రభుత్వం రాగానే రూ.3వేల పెన్షన్ ను రూ.4వేలు చేసేది చంద్రబాబే. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి పెన్షన్ తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇంటివద్దనే అందిస్తాం. ఓడిపోయినా మంగళగిరిని నా సొంతం చేసుకుని అహర్నిశలు కష్టపడ్డా. ప్రతిపక్షంలో ఉండి 29 అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదరికం లేని మంగళగిరిగా తీర్చిదిద్దుతా. అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా మంగళగిరి నియోజకవర్గాన్ని మారుస్తా. నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

**యువనేత దృష్టికి హుడాకాలనీ సమస్యలు..** మంగళగిరి బాపనయ్య నగర్-హుడా కాలనీ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారిని ఆదుకోవాలి. ఇళ్లు లేని వారికి నిర్మించి ఇవ్వాలి. బీ-ఫారం పట్టాల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలి. షరతులు లేకుండా పెన్షన్ అందించాలి. డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి వసతి కల్పించాలి. నీటి వసతి లేని ప్రాంతంలో బోరింగ్ వేయాలి. టిడ్కో ఇళ్లకు రుణం చెల్లింపు భారంగా ఉంది. ముస్లిం మైనార్టీలకు స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ.. తలసేమియాతో బాధపడేవరాకి క్లినిక్ ఏర్పాటుచేసి ఆదుకుంటాం. నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తాం. బీ-ఫారం పట్టాల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలు అందజేస్తాం. కోతలు లేకుండా సంక్షేమం అందిస్తాం. శాశ్వత భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు కుళాయి ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# డాక్టర్ మొర్రి పిచ్చయ్య దంపతులకు సన్మానం



**గిద్దలూరు, ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రాచర్ల మండలంలోని శ్రీ నెమిలిగుండ రంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ గోపాలకృష్ణ యాదవ అన్నదాన సత్రంకు సహకరించిన దాతలకు సన్మాన కార్యక్రమం బుధవారం సత్రం అధ్యక్షులు వేల్పుల పెద్ద రాజయ్య నిర్వహించారు. సత్రం అభివృద్ధికి చాలా మంది భక్తులు ఆర్థిక సహాయం మరియు అన్నదానానికి అవసరమైన బియ్యం తదితర వస్తువులు ఇచ్చి ఉన్నారు. ఈరోజు సత్రంకు హాజరైన సహకరించిన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యడవల్లి గ్రామానికి చెందిన శ్రీమతి మొర్రి తిరుపతమ్మ , డాక్టర్ మొర్రి పిచ్చయ్య దంపతులను అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

# త్రాగునీటి సమస్య తీరింది



**విస్సన్నపేట,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండు వేసవిలో గడపగడపకు నాలా ద్వారా త్రాగునీరు అందించాలనే లక్ష్యం సఫలీ కృతం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూమిలో వాటర్ లెవెల్స్ అడుగంటి పోవడం తో గతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మూ డు బోర్లు వేసిన ఫెయిల్యూర్ కావటం అధికారుల సహకారం తో సమస్య పరిష్కారం కావడంతో గురువారం ఉదయం నుండి మూడు ,నాలుగు, ఐదు, ఆరు, ఏడు వార్డుల ప్రజానీకానికి నిరంతరం త్రాగు నీరు సరఫరా జరుగుతుందని తెలుస్తోంది.ప్రత్యేక అనుమతులు తీసుకొని నీటి సమస్యను పరిష్కరించిన అధికారులకు సర్వత్ర కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో నే నామినేషన్



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ప్రజాసేవ చేయాలనే సంకల్పం తోనే కాకినాడ రూరల్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు కర్రి గోపాలకృష్ణ కర్రి గోపాలకృష్ణ అన్నారు. ఆయన బుధవారం కాకినాడ రూరల్ తహశీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్ కు తమ నామినేషన్ దాఖలు సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో తాను నామినేషన్ వేయడం జరిగిందని, తనకు ఎవరిపైనా వ్యక్తి గత విభేదాలు లేవని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.తనకు అన్ని సామాజిక వర్గాల నుంచి మద్దతు ఉందని వారి ప్రోద్భలంతో నామినేషన్ దాఖలు చేసానని కాకినాడ రూరల్ నియోజకవర్గం ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చొల్లంగి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకొని వెళ్ళాలి - సీఐ కృష్ణ మోహన్



**కూకట్పల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్తు తెలియని 22 మోటర్ సైకిల్స్ ను పోలీస్ స్టేషన్ ఆవరణలో గత కొంత కాలంగా ఉన్నాయని కూకట్ పల్లి సిఐ కృష్ణమోహన్ వెల్లడించారు. ఈ వాహనాలకు సంబంధించిన యజమానులు సరైన ధ్రువపత్రాలతో స్టేషన్ లోని సంబంధిత అధికారులను కలిసి వాటిని చూపిస్తే వాహనాలను వారికి అందజేస్తామని తెలిపారు. ఇప్పటికే ఈ వాహనాలకు సంబంధించి వారి యజమానులకు రిజిస్టర్ పోస్టు ద్వారా రెండు సార్లు నోటీసులు పంపించడం జరిగిందని వారు సరైన సమయంలో వచ్చి వారి వాహనాలను తీసుకొని వెళ్లాలని సూచించారు. లేదంటే చట్ట ప్రకారం ఆ వాహనాలను వేలం వేస్తామని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.



ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గం,జి కొండూరు మండలంలోని ఆత్కూరు గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ బీజేపీ జనసేన పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం.
-జి.కొండూరు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :

# గ్యాస్ సిలిండర్ పేలి భారీ అగ్నిప్రమాదం

## సంఘటన స్థలాన్ని సందర్శించి, బాధితులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే గాంధీ.....






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్ ఎస్టేట్స్ లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం సంభవించింది అని తెలియగానే కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితులను పరిశీలించి,ఫైర్ మరియు డిఆర్ఎఫ్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చి, తక్షణ సహాయక చర్యలలో పాల్గొని,బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అకస్మాత్తుగా గ్యాస్ సిలిండర్ పేలడం దురదృష్టకరం అని,బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని,ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగినది.దేవుడి దయ వలన ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు అని,గ్యాస్ పేలుడు కాకుండా ప్రతి ఒక్కరు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని, వంట గ్యాస్ వినియోగించే సమయంలో అన్ని రకాల చర్యలు,స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని,సూచనలు తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.గ్యాస్ సంస్థలు గ్యాస్ వినియోగదారులకు కనీస నియమాలు,జాగ్రతలు, సూచనలు వివరించాలని గ్యాస్ వినియోగం ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర్లు,బాబ్జి, సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చేతివృతుల మమేక మధు విస్తృ ప్రచారం చేసిన వసంత

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):**–కోండపల్లి లో ఇంటింటి ఎన్నికల ప్రచారం లో మంగళవారం నాడు నిర్వహించారు మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా పలువురు చేతివృతుల కళాకారులను కలిసి వారిని అపాయ్యంగా పలకరిస్తూ వారి కష్ట సుఖాలు గురించి తెలుసుకుంటూ వారిలో ఒకడిగా ముందుకు సాగుతూ ఎన్నికల ప్రచారం సాగించారు.తమ ప్రియతమ నేత స్వయంగా తమ వద్దకు వచ్చి అప్యాయంగా పలకరిస్తూ తమ కష్టాలు గురించి అడిగి తెలుసుకోవడం తో చేతివృతుల వారు సంతోషం వ్యక్యం చేస్తున్నారు.మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ సతీమణి శీరిష విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇబ్రహీంపట్నం లోని 17,18 వార్డులో పార్టీ నాయకులు మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేస్తున్న వసంత కృష్ణ ప్రసాద్ కు యంపిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ కు సైకల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక పార్టీ నాయకులు మహిళా నేతలు తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కించిత్ కర్తవ్యం!



చిన్న చిన్న సమస్యలకు
తల బాదుకుని ఏడ్వకు
కలలన్నీ చెదిరాయని
విలవిలలాడకు నేస్తం!
మరణమే శరణ్యమని
మనస్తాపం చెందకు
మట్టి మనిషినని నీలో
నీవు కుమిలి కుమిలి పోకు
చిటారు కొమ్మన పక్షి
కున్న ప్రశాంతను చూడు
రాలిపోతానని తెలిసిన
ఆకుకున్న ధైర్యం చూడు
అమావాస్య వెనువెంటనే
పున్నమి ఏతెంచినట్లు
కష్టాల వెనుక సుఖాలు
జీవితాల్లో మిరుమిట్లు
ఆకాశమే హద్దుగా
భూలోకమే సాక్షిగా
ఆత్మస్థైర్యంతో ఇక
చెలరేగుము యోధునిగా

**-గద్వాల సోమన్న**
9966414580

# నూతనంగా ఎస్సీ ఎస్ ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని, ఐడిఎ జీడిమెట్ల ఫేస్ – 1 లో నూతనంగా నెలకొల్పినటువంటి ఎస్బిఎస్ ఎంటర్ప్రైజెస్ ను, బుధవారం ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ... యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి నెలకొలుపుకోవాలన్నారు. ఎంటర్ప్రైజెస్ ప్రోప్రైటర్స్. ఉండ్రు విల్సన్, రామకృష్ణ ను అభినందిస్తూ, శుభాభినందనలను తెలియజేశారు. కార్యక్రమంలో అనిల్, ఆనంద్, రెడ్డి, ఉండు రాజ భూషణం, శాంతా, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇయర్ ఏదైనా.. రికార్డ్స్ వికాస్ కళాశాలవే!!

- ఇంటర్ ఫలితాలలో అద్భుతమయిన మార్కులు
- డైరెక్టర్ జమున రవికుమార్ కృషితో వికసిస్తున్న విద్యా కుసుమాలు




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** ఇయర్ ఏదైనా.. రికార్డ్స్ వికాస్ కళాశాలవే అని 2024 సంవత్సరంలో కూడా రికార్డ్స్ తిరగ రాశారు గోదావరిఖని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు. బుధవారం విడుదల అయిన ఇంటర్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ భాగంలో నవ్యశ్రీ 990, సాత్విక 983, అక్షిత రెడ్డి 980, హన్సిక 980, బైపిసి గ్రూపులో భావన తేజశ్రీ 959, సీఈసీ గ్రూపులో అభినయశ్రీ 914 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో యశ్వంత్ 465, మోక్షిత్ 456, రుషికేష్ 455, బైపీసీ గ్రూపులో దీక్షిత్ 408, సీఈసీ గ్రూపులో అక్షయ 450, ఫాతిమా 440, సాహిల్ 437 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాలలో అద్భుతమయిన మార్కులు సాధించిన ప్రథమ ద్వితీయ సంవత్సరము విద్యార్థులను కళాశాల డైరెక్టర్ చైర్మన్ నాగండ్ల జమున రవికుమార్, ప్రిన్సిపాల్, లెక్చరర్లు అభినందించారు. డైరెక్టర్ జమున రవికుమార్ కృషితో వికసిస్తున్న విద్యా కుసుమాలను చూసి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికో వెళ్లి లక్షలు ఖర్చు చేసుకాకుండా... అతి తక్కువ ఫీజుతో ఉన్న ఊరిలోనే అద్భుతమైన విద్యను అందిస్తున్న వికాస్ కళాశాల రాబోవు రోజుల్లో మరిన్ని రికార్డులు సొంతం చేసుకోవాలని తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు.




# ఏరియా ఆసుపత్రిలో కార్డియాక్ క్యాథ్ ల్యాబ్!!

- త్వరితగతిన పనులు పూర్తి చేయాలి
- గుండె సంబంధిత వ్యాధులకు పరీక్షలు, వైద్యం ఇక్కడే
- బలరాం నాయక్, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి రామగుండం రీజియన్ వన్ ఏరియా ఆసుపత్రిలో కార్డియాక్ క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుతో కార్మికులకు గుండె సంబంధిత వ్యాధులకు పరీక్షలు వైద్య చికిత్స ఇక్కడే అందుబాటులోకి వస్తుంది అని తెలిపారు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్. ఈ మేరకు బుధవారం ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ ఏర్పాటు స్థలం పరిశీలించి సింగరేణి అధికారులకు పలు సూచనలను చేశారు. అధునాతన టెక్నాలజీతో ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు కార్మికుల శ్రేయస్సు కోసం అత్యవసర చికిత్సలన్ని ఏరియా ఆసుపత్రిలోనే అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమైన విషయమని తెలిపారు సీ అండ్ ఎండి. సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తరహాలో ఏరియా ఆసుపత్రిని తీర్చిదిద్దడానికి సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీ అండ్ ఎండి వెంట ఏరియా జీయం చింతల శ్రీనివాస్, ఆర్జి టూ ఏరియా జిఎం సూర్యనారాయణ , ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, హెల్త్ ఆఫీసర్స్ డాక్టర్ సుమన్, డాక్టర్ పద్మ తదితరులు ఉన్నారు.

# నాసిరకం బ్రిడ్జి నిర్మాణం పై అధికారులు స్పందించాలి

## సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నాసిరకం రైల్వే బ్రిడ్జి నిర్మాణం పై అధికారులు స్పందించాలి అంటున్న గ్రామస్తులు సుజాతనగర్, మంగపేట వేపలగడ్డ గ్రామాల రహదారి మధ్యలో నాసిరకంగా చేపడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపివేయాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం ఆందోళన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కసాని ఐలయ్య సిపిఎం నాయకులు పాల్గొన్నారు జరుగుతున్న పనులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం నుంచి నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు నిర్మాణ పనులు నాసిరకంగా నిర్మించడం వలన బ్రిడ్జి కూలిపోయిందని బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతుండగా ఇప్పటికే ముగ్గురు చనిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు,పనులు జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారులు సైట్ ఇంజనీరు, ఆర్ అండ్ బి ఎఇ, డిఇ లేకుండా పనులు కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా సరైన నాణ్యత లేకుండా చేపట్టడం జరుగుతుంది అని అన్నారు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో భవిష్యత్తులో బ్రిడ్జి కుంగిపోయి భారీ ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు బడ కాంట్రాక్టర్ కావడంతో అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడటం లేదని ఇష్టానుసారంగా నిర్మించడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని మండిపడ్డారు ఇప్పటికైనా అధికారులు స్పందించి, నాసిరకంగా నడుస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిపి వేయాలని , సదరు కాంట్రాక్టర్ లైసెన్సు రద్దుచేసి , అధికారులు వెంటనే వేరే కాంట్రాక్టర్ తో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పనులు జరపాలని, ఇదే పద్ధతి కొనసాగితే పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం నాయకులు,ధర్మ సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, సిపిఎం మండల నాయకులు కొండే కృష్ణ, బుల్లెట్ పుల్లయ్య , భాస్కర్ హత్తిరం, ఉడుగుల శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి రాష్ట్ర ర్యాంకర్ కు అభినందనలు



## వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు దంపతులు

**విస్సన్నపేట ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ ఆకుల పుల్లయ్య ముని మనవరాలు ఏ వి ఎన్ మనస్వి టెన్త్ క్లాస్ పరీక్షలలో 599 /600 మార్కులు సాధించినందుకు విస్సన్నపేట వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు దంపతులు అభినందించారు.




# చందనాది లేపనాల అలంకారాలతో కొలువైన మారెమ్మ తల్లి

**విస్సన్నపేట ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారు చందనాది లేపనంల అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమాచారాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి వై సీతారామయ్య తెలియజేశారు.

# కూకట్ పల్లి జోన్ నారాయణ ఇంటర్ మార్కుల ప్రభంజనం



**కూకట్ పల్లి ఏప్రిల్ 24(వార్తాప్రభ)** బుధవారం విడుదల అయిన ఇంటర్మీడియేట్ ఫలితాలలో కూకట్ పల్లి జోన్ నారాయణ విద్యాసంస్థల విధ్యార్థులు అధ్భుతమైన విజయం సాధించారు. ఎంపీసీ మెదటి సంవత్సరం విభాగంలో 10 మంది విధ్యార్థులు 470 కి గాను 468 మార్కులు, 56 మంది విధ్యార్థులు 470 కి గాను 467 మార్కులు సాధించారు. బిపి సి మెదటి సంవత్సరం విభాగంలో 4 గురు విధ్యార్థులు 440 కి గాను 437 మార్కులు, 6 గురు విధ్యార్థులు 440 కి గాను 436 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం విభాగంలో 993 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ అధ్భుత విజయం ఓక్క నారాయణ విధ్యార్థులకు మాత్రమే సాధ్యమని మరోక సారి నిరూపించారు. ఈ మార్కులు సాధించిన విధ్యార్థులను,వారి తల్లిదండ్రులను మరియు అద్యాపక బృందంను నారాయణ విధ్యాసంస్థల కోర్ డీన్ శ్రీనివాసరావు , ఎజియమ్ రమేష్, మరియు ప్రిన్సిపాల్స్ అభినందించడం జరిగింది.



# తెలంగాణలో కమలం వికసిస్తేనే అభివృద్ధి!!

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన చూసిన ప్రజలు ఆలోచన చేయాలి మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు ఆకుల శశి కుమార్, బీజేపీ నాయకులు




**పెద్దపల్లి/ 8వ కాలనీ: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణలో కమలం వికసిస్తేనే అభివృద్ధి సాగుతుంది అని 8వ కాలనీ ప్రజలకు తెలియజేశారు ఆ ప్రాంత బిజెపి నాయకులు ఆకుల శశి కుమార్. ఈ మేరకు బుధవారం కాలనీలో ఇంటింటికి తిరుగుతూ లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన చూసిన ప్రజలు ఆలోచన చేయాలి అని కోరారు. మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు చూసేలా చేస్తున్నది అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో నాయకులు శ్రీనివాస్, దేవేందర్, సాగర్, రాజ్ కుమార్, సాయి, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సప్త సముద్రాలు దాటి వచ్చిన మానవత్వం!!

## విద్యార్థిని మానసకు అప్పన్న హస్తం అందించిన అమెరికా దంపతులు




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** కూతురు సితార జన్మదినం సందర్భంగా జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన మానస అనే విద్యార్థినికి ఆపన్న హస్తం అందించారు అమెరికాలో నివాసముంటున్న దంపతులు ఏనుగు పూజ వివేక్ వర్ధన్. జ్యోతి గాంధీ ఫౌండేషన్ చేస్తున్న సేవలను సోషల్ మీడియా వేదికగా చూస్తున్న తాము తన కూతురు జన్మదినం సందర్భంగా సహాయ కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. అలాగే గణేష్ నగర్ ప్రాంతంలోని మదర్స ఆశ్రమంలో చిన్నారులకు పాకెట్ మనీ అందజేశారు. సప్త సముద్రాలు దాటి వచ్చిన మానవత్వంను ఫౌండేషన్ కార్యనిర్వాహకులు దయానంద్ గాంధీ, మదర్సా నిర్వాహకులు, లీలావతి, రాజేశ్వరి తదితరులు అభినందించారు.

# ఖమ్మం పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వచ్చే నెల 13న జరుగు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ స్థానానికి కొత్తగూడెం పట్టణానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అడ్వకేట్ యెర్రా కామేష్ బుధవారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం కామేష్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలు తొంబై శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తుందని,అన్ని పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్స్ కేటాయిస్తున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే జనరల్ స్థానాల్లో బీసీ,ఎస్సీ లకు టిక్కెట్లు కేటాయిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు పరచడమే బీఎస్పీ లక్ష్యమని కావున బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా ఇంచార్జ్ మెకతోట పుల్లయ్య,ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు,గంధం మల్లికార్జున్ రావు,మిరియాల నాగరాజు,బి.ఉపేందర్,సాయిఅల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ విజయాన్ని కాంక్షిస్తూ మెట్ల మార్గంలో నడుచుకుంటూ వెళ్లి

# ఏడుకొండల స్వామిని దర్శించుకున్న నేతలు...



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24(వార్తాప్రభ):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డితోపాటు వారణాసిలో ప్రధాని నరేంద్రమోడీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఒబీసీ మొర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో బిజెపి నాయకులు దీపక్, శివకుమార్, సిహెచ్ రాజు ప్రభృతులు కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని మెట్ల మార్గం ద్వారా నడుచుకుంటూ వెళ్లి దర్శించుకున్నారు. ప్రజా సేవకులైన కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో ఎంపీగా విజయాన్ని అందుకోవడంతోపాటు నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రి పీఠాన్ని అధిష్టించాలని ఏడుకొండల స్వామిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ తెలిపారు. మోడీతోనే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశంలో ప్రగతి, సుస్థిరమైన పాలన సాధ్యమవుతుందని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

# ఎడిటోరియల్

## పిఠాపురం కింగ్ మేకర్ ఆయనే ?

వర్మ పేరు ఇపుడు పిఠాపురంలో మారుమోగుతోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నామినేషన్ పత్రాలను ఆయన వెంటే ఉండి వర్మ కూడా అందజేయడం విశేషం. ఇక పవన్ ప్రతీ సభలో వర్మను పొగుడుతున్నారు. ఆయన త్యాగం అంటూ కితాబు ఇస్తున్నారు. వర్మకు ఉన్నత పదవి తొందరలో దక్కుతుందని కూడా చెబుతున్నారు. ఇప్పటికే వర్మకు చంద్రబాబు ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చారు. మరి ఉన్నత పదవి అంటే అంతకంటే ఎక్కువా తక్కువా అన్న చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే పిఠాపురంలో టీడీపీ అంటే వర్మ మాత్రమే అన్న భావన ఉంది. అక్కడ క్యాడర్ మొత్తం వర్మ చెప్పినట్లే నడుస్తుంది. వర్మ కనుక కనుసైగ చేస్తే వారు మద్దతు ఎటు వైపు అయినా తిప్పుతారు అన్న మాట ఉంది. అందుకే వేలాది మందితో నామినేషన్ వేసినా కూడా జనసేనకు గెలుపు ధైర్యం చిక్కడం లేదు. వర్మను నిరంతరం మంచి చేసుకునే పనిలోనే ఉంది. పవన్ అయితే తన పక్కన వర్మ లేకపోతే కనీసం అడుగు బయటకు తీయడం లేదు. వర్మకు ఈ రకమైన ప్రయారిటీ ఇవ్వడం జనసేన వారికి నచ్చడం లేదు అన్న ప్రచారం కూడా ఉంది. మరో వైపు చూస్తే పిఠాపురంలో లోకల్ లీడర్స్ చాలా మంది ఉన్నారు. కానీ టీ టైం ఉదయ్ కి జనసేన బాధ్యతలు అప్పగించడం పట్ల జనసేన వర్గాలు రగులుతున్నాయి. దాంతో పాటు వర్మ పెత్తనం ఎక్కువ అవుతోందని వారు గుస్సా అవుతున్నారు. జనసైనికులకు పవన్ దేవుడుతో సమానం. పవన్ తలచుకుంటే ఆయన గెలుపు ఎవరూ ఆపలేరు అన్నది వారి విశ్వాసం. వర్మ జపం ఎందుకు అని వారు మధనపడుతున్నారుట. ఇవన్నీ ఇలా ఉంచితే తరచూ వర్మది త్యాగం అని పవన్ పొగుడుతూంటే టీడీపీలో ఆయన అనుచరులు ఎందుకొచ్చిన త్యాగం రాజు గారు అని చికాకు పడుతున్నారుట. వారిని దారిలో పెట్టి జనసేనకు మద్దతుగా ఓట్లు వేయించడం ఇపుడు వర్మ చేతిలోనే ఉంది. వర్మ నిలబడతారు అని ఈసారి కచ్చితంగా ఎమ్మెల్యే అవుతారు అని ఆయన అనుచరులు బలంగా నమ్మారు. కానీ పొత్తుతో రాజకీయం కాస్తా వేరే రూట్ పట్టింది. మరో వైపు చూస్తే వర్మను పొగుడుతూనే జనసేన తమ పనిలో తాము ఉందని అంటున్నారు. అంటే ఎటు నుంచి ఎటు వచ్చినా తమ జాగ్రత్తలు తాము తీసుకోవాలని చూస్తోంది అని అంటునారు. జనసేన తరఫున నాగబాబు పెద్దరికం పాత్ర పోషిస్తున్నారు ఆయన మొత్తం కో ఆర్డినేట్ చేస్తున్నారు. అయితే ఎవరు వచ్చినా ఎందరు డైరెక్షన్ చేసినా పిఠాపురం మొత్తం రాజకీయం వర్మకు తెలిసినంతగా మరెవరికీ తెలియదు అని అంటున్నారు. దాంతోనే వర్మ కీ రోల్ పోషించడం ఖాయం అంటున్నారు. ఇక జనసేన గెలిస్తే వర్మకు లాభమా నష్టమా అన్న యాంగిల్ లో కూడా సాగుతోంది. పవన్ గెలిచి జనసేన టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే పవన్ కచ్చితంగా మంత్రి అవుతారు. అపుడు వర్మ పరిస్థితి ఏమిటి ఆయనకు ఇపుడు ఎన్నికల వేళ ఇస్తున్న ప్రాధాన్యత ఒడ్డుకు చేరాక ఇస్తారా అన్న డౌట్లు కూడా వస్తున్నాయట. పైగా ఇక్కడే తన నివాసం ఏర్పాటు చేసుకుంటాను పిఠాపురం తన సొంత నియోజకవర్గంగా చేసుకుంటాను అని పవన్ చెబుతున్నారు. దీంతో పవన్ గెలిస్తే వర్మకు రాజకీయంగా కష్టకాలమేనా అన్న చర్చ కూడా మరో వైపు వస్తోంది. మకుటం లేని మహరాజుగా టీడీపీలో పిఠాపురంలో వెలిగిన వర్మ ఇపుడు పవన్ ని గెలిపించిన తరువాత తన రాజకీయం ఏమిటి అని కూడా ఆలోచించుకోవాలని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే పవన్ ని ఎలాగైనా ఓడించాలని చూస్తున్న వైసీపీ కూడా వర్మ వైపే చూస్తోందని అంటున్నారు. ఎన్నికల వేళకు ఏమైనా మార్పులు జరుగుతాయని దాంతో పిఠాపురం ఫలితం అనూహ్యంగా ఉన్నా ఆశ్చర్యం లేదని అంటున్నారు. మొత్తం మీద చూస్తే వర్మ కింగ్ కాకపోయినా కింగ్ మేకర్ అవుతారు అని అంటున్నారు ఆయన తిప్పే చక్రం తోనే పిఠాపురం ఫలితాలు ఎటు నుంచి ఎటైనా మారుతాయని కూడా అంటున్నారు. దాంతో పిఠాపురం రాజకీయం హాట్ హాట్ గా మారింది. ఆసక్తిని కూడా కలిగిస్తోంది.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించలేని స్థితిలో రాజకీయ పార్టీలున్నాయి

- వైసీపీ, బీజేపీ దొందూ దొందే! ఓటు ఎవరికి వేసినా వెళ్ళేది పువ్వే గుర్తుకే
- జైభారత్ పార్టీ విజయవాడ పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించలేని స్థితిలో రాజకీయ పార్టీలు న్నాయని జై భారత్ నేషనల్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము) ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం ఉదయంపశ్చిమలో వ్యాపార వర్గాల సమస్యల్ని తీరుస్తా..అడుగడుగునా అండగా ఉంటామని పోతిన రాము స్థానిక వ్యాపారులకు హామీ ఇచ్చారు. అలాగేవైసీపీ, బీజేపీ దొందూ దొందే అని, ఎవరికి ఓటు వేసినా అది చేరేది పువ్వు గుర్తుకే అని జైభారత్ పార్టీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ఆరోపించారు. ఈ సంకట రాజకీయ పరిస్థితుల వల్లనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్నారు. పోతిన రాము తన బ్యాటరీ టార్చ్ ప్రచారాన్ని బుధవారం వన్ టౌన్ లోని దూది ఫ్యాక్టరీ సందు, బూరాడ వారి వీధి, చేపల మార్కెట్, కొత్తపేటలో నిర్వహించారు. ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ, ప్రతి వీధి కార్నర్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించలేని స్థితిలో అన్ని పార్టీలున్నాయని, చివరికి అంతా కలిసి కేంద్రంలో అన్ని చట్టాలకు గుడ్డిగా తలలు ఊపే పరిస్థితి ఉందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా జేడీ లక్ష్మీనారాయణ జైభారత్ నేషనల్ పార్టీ వచ్చిందని, తమ బ్యాటరీ టార్చ్ రాష్ట్రానికి వెలుగు నింపుతుందన్నారు. విజయవాడ పశ్చిమ సమస్యలపై తాను అధ్యయనం చేశానని, వాటికి పరిష్కారాన్ని సాధిస్తానని పోతిన రాము హామీ ఇచ్చారు. కొండ ప్రాంతవాసులను కష్టాల నుంచి గట్టెక్కిస్తామని, అక్కడ ముందుగా మెట్ల పునర్ నిర్మాణం చేస్తామన్నారు. కాళేశ్వరరావు మార్కెట్లో వర్తక, వాణిజ్య, కార్మిక వర్గాలకు రెస్ట్ హౌస్ నిర్మిస్తామన్నారు. తనకు ప్రచారంలో అన్ని వర్గాల మద్దతు లభిస్తోందని, ముఖ్యంగా ముస్లిం, మైనారిటీ ప్రాంతాల్లో అపూర్వ స్వాగతం లభిస్తోందని పోతిన వెంకట రామారావు పేర్కొన్నారు.

## అనగాని నామినేషన్ కి ఇసుకేస్తే రాలనంత జనసంద్రాయం

- జన ప్రభంజనాన్ని నాడు కలియుగ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చూశాం... నేడు అనగాని నామినేషన్ ప్రక్రియలో చూస్తున్నామంటూ ఉబలాటం..
- టౌన్ కి ఎటుచూసినా మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభన....
- మునుపెన్నడూ లేని విధంగా కొంగు బిగించి భారీస్థాయిలో కదం తొక్కిన అబలలు ...
- గత మెజారిటిని తిరగరాస్తూ ప్రజా బలమున్న అనగానికే రేపల్లె పట్టాభిషేకం...





**చెరుకుపల్లి ఏప్రియల్ 24 ( వార్తాప్రభ ప్రతినిధి ) :-** ఏ దేశమేగినా ఎందు కాలిడిన ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన పొగడరా నీ తల్లి భూమి భారతిని...నిలపరా నీ జాతి నిండు గౌరవము అన్నట్లుగా రేపల్లె గడ్డపై పుట్టి ఎదిగేకొద్ది అణిగి మణిగి ఉంటూ తన జీవన నడవడిలో ఇతరులెవ్వరు ఏలేట్టి చూపీయటానికి కూసింత ఆస్కారం లేకుండా మచ్చలేని విధంగా ఎంతో హుందాతనంగా పెరిగిన ప్రజాసేవా తత్పర్యులు... మన రేపల్లె నియోజకవర్గానికి ఎల్లకాలం ప్రజా సేవటానికి అర్హత ఉన్న ఆపద్బాంధవ చక్రవర్తి అనగాని సత్యప్రసాద్. ఇంతటి ఔన్నత్యం ఉన్న సత్యప్రసాద్ జరుగబోయే ఎన్నికల వేళయందు రేపల్లె నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ మరియు జనసేన పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో ఉండి ఈనెల అనగా ఏప్రియల్ 24 వ తేదీ నాడు ప్రజా సుఖ జీవనం కోసం ఊరు వాడ సేవ చేయటానికి రేపల్లె పట్టణంలో నామినేషన్ దాఖలు చెయ్యుచున్నారని ఆనోటా ఈనోటా విన్న ప్రజలు...మా కుటుంబ సభ్యుడు ప్రజా మేలు కొరకు నామినేషన్ వేస్తుంటే మేమెందుకు ఇంటి దగ్గర కూర్చోవాలి అని ప్రశ్నించుకొంటూ కులమతాలకు అతీతంగా యావన్మంది బాగోగులు కోసం నిరంతరం అందుబాటులో ఉండి ఎండనకా వానకా ఎట్టి చాకిరీ చేసే నిష్టాయుత మనస్వి అని కొనియాడుతూ ఉన్నపళంగా ఎక్కడెక్కడో ఆయా భుక్తి పనుల్లో నిమగ్నమై ఉన్న యావన్మంది ఎవ్వరికీ వారే స్వచ్ఛందంగా ఉరుకులు పరుగులు మీద తండోప తండులుగా తరలి వచ్చి కనుచూపు మేర కిక్కిరిసి ఊపిరాడిని రీతిలో ముచ్చెమటలను ఉగ్గారిస్తూ ఎంతో ఓపికతో నూతన హుషారు తనాన్ని వ్యక్తి పరుస్తూ సత్యప్రసాద్ నామినేషన్ కార్యక్రమ ప్రక్రియలో పాల్గొనటం తెలుగు జాతే గర్వించదగ్గ అంశమని వినిపిస్తున్న ప్రజావాణి. నిజానికి అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గానికి పోటీ లేని అభ్యర్థిగా ఇనానమస్ అయ్యే ఛాన్స్ ఉన్నట్లుగా లోకంలో రూమాలు వినిపిస్తున్న వేళయందు ప్రజాక్షేత్రంలో పలు మార్లు ఓటమిని చవిచూసి...పని పాటు లేని కొందరు సుకుమారులు దాపరించి వారు ఉద్ధరించేది ఏమి లేకపోయినను నాలుగు కాసులు సంపాదించుకున్నామన్న ఉబలాటంతో మెహర్బాని కోసం నేను చూడు...నా అందం చూడండి అంటూ ఆర్భాటంగా వారు కొనసాగిస్తున్న నయగార ఉల్లాసాలను గమనిస్తున్న ప్రజలు ఇదెక్కడి సోకు అంటూ చమత్కరిస్తూ మూతి సడలించుకొంటూ ముసిముసి నవ్వులతో హేళన చేస్తూ ప్రజలు చెవ్వులు కొరుక్కుంటున్నారు. ఏది ఏమైనను ఎలాగైనా ఎన్నికల బరిలో అనగానికి గట్టి పోటీని ఇవ్వటానికి పత్యర్థుల పాచికలకు ఈ రేపల్లె సిగ్మెంట్ లో పప్పులుడకవని ప్రజలు నిర్మోహమాటంగా ఘాటుగానే చెప్పుతున్నారు.

## టిడిపిలోకి వరుసగా చేరికలు...

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి.....

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండల పరిధిలోని పూలచింత గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం బజారి మరియు 25 కుటుంబాలు ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సంధ్భంగా బీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన పోయి సుపరిపాలన వచ్చి రైతులతో పాటు ప్రజలందరికీ మంచి రోజులు రావాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాష్ట్రంలో రాక్షస పాలన సంహరించడానికి ప్రతి ఒక్కరూ చేయి కలపాల్సిన సమయం ఆసన్నమైంది అని, అందుకు పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన రెండు ఓట్లను తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీలోకి చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడారు, టిడిపి పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ సంధ్భంగా వీరికి టిడిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి డాక్టర్ బి వి జయనాగేశ్వర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు నాగరాజు గౌడ్, మండల క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి,రైస్ మిల్ నారాయణరెడ్డి,హాలహార్వి దావీదు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీయే కూటమి విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి కే మా మద్దతు

- తమ డిమాండ్ల సాధన ఆయన ద్వారానే సాధ్యమని నమ్ముతున్నాం
- నాయి బ్రాహ్మణ సంఘం నేతలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి )**స్పా సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న వాళ్ళు నాయి బ్రాహ్మణ వర్గాలే అన్న ప్రచారం వల్ల తమ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లుతుందని, వారికి సెలూన్ లకు అవకాశం ఇవ్వకుండా జీవో తీసుకు రాగలిగే సామర్థ్యం పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)కే ఉందని తామందరం నమ్ముతున్నామనీ, ఎన్నికల్లో సుజనాకె మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నేతలు తెలిపారు. బీజేపీ ఎన్నికల కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు కేవి రామారావు మీడియా తో బుధవారం మాట్లాడారు. నాయి బ్రాహ్మనులకు అన్ని దేవాలయాల్లో బోర్డు మెంబర్ అవకాశం కల్పించాలని, తమ కులంలో ఎక్కువ మంది ఆర్ ఏం పీ వైద్యులుగా జీవనం సాగిస్తున్నారని వారికి ప్రభుత్వ భవనాల్లో తక్కువ అద్దెకు గదులు కేటాయించాలని కోరారు. వాయిద్య కారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంగీత పరికరాలు సబ్సిడీకి అందించాలని, మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల్లో తమకు రిజర్వేషన్లు కల్పించాలని, పుణ్య క్షేత్రము లలో మహిళలకు ప్రత్యేకంగా క్షవర శాలలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన సుజనా ద్వారా సాధ్యం అన్న నమ్మకంతో తమ కులస్తులు అందరూ సుజనా కే మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. సంఘం నాయకులు ఉప్పాడి రాము, కె శ్రీను, పి హేమంత్ తదితరులు కూడా మాట్లాడారు.

## వైసీపీలోకి చేరిన కురువ సామాజిక వర్గీయులు



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక,బుట్టా శివ నీలకంఠ సమక్షంలో సీనియర్ నాయకులు కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నందవరం మండలంలోని హాలహర్వి గ్రామానికి చెందిన కురువ తిక్కయ్య,కురువ ఎల్లన్న,కురువ చిన్న తిక్కయ్య,కురువ వీరనాగుడు, కురువ ఈశ్వరప్ప,కురువ దేవరనాగప్ప, కురువ బీరప్ప,కురువ అయ్యప్ప,కురువ సోమన్న,కురువ జట్టింగుప్ప,కురువ బజారి,కురువ పెద్దరంగన్న,కురువ పెద్ద నరసింహులు,చిన్న నరసింహులు మరియు సుమారు 36 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కురువ రంగన్న, హజరత్ ఖిలాల్,ఖాసీం నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## అభయ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి )**మిల్క్ ప్రాజెక్ట్ సమీపంలోని అభయ వీరాంజనేయ స్వామి వారిని బుధవారం పశ్చిమ నియోజక వర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం హనుమద్దీక్షా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ సుజనా చౌదరి కి స్వాగతం పలికారు. పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ అభయ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం సంతోషకరమని ప్రజలందరూ స్వామి వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అభయ వీరాంజనేయ స్వామి ఆలయం గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్. అడ్డూరి శ్రీనివాసరావు పొట్నూరి గణేష్ ఆర్గనైజర్ రాంపిళ్ళ ఓంకార్ హనుమద్దీక్షా సేవాసమితి సభ్యులు హనుమాన్ దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## హస్తాన్ని వదిలేసి ఫ్యాన్ గాలికింద చేద తీరనున్న నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా ముహిద్దీన్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా ముహిద్దీన్ హస్తాన్ని వదిలేసి ఫ్యాన్ కింద చేద తీరనున్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రధాన కార్యాలయంలో... మర్యాదపూర్వకంగా. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అసిఫ్ కి కలిసిన. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ.ఏఐసీసీ సభ్యులు. నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు. షేక్ ఖాజా మొయిద్దీన్.. ఆసిఫ్ ని శాలువాలతో సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి. త్వరలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో. షేక్ ఆసిఫ్ సారధ్యములో. చేరనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న. అభివృద్ధి సంక్షేమం చూసి ఆకర్షితుడై.జరగబోవు ఎన్నికల్లో. త్వరలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులతో భారీ వైఎస్ఆర్సిపి.చేరిక జరుగుతుందని ఖజా చెప్పారు. ఈ ఆత్మీయ కలయకలో.జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్. షేక్ గౌస్ మోహిద్దీన్. రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు. షేక్ బాజీ షాహిద్. హుస్సేన్ షరీఫ్. ముత్యాల రాంబాబు. షేక్ కాజా. మెట్టు వెంకటరెడ్డి. షేక్.సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా షేక్ ఎమ్ డి వహిద్ నియామకం

### పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆషిఫ్ తో మర్యాద పూర్వక కలయిక

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ



నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో... నూతనంగా నియమితులైన. వైఎస్ఆర్సిపి పార్టీ.రాష్ట్ర జాయింట్ సెక్రటరీ. షేక్ ఎండి వహీద్. మర్యాదపూర్వకంగా బుధవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి. షేక్ ఆసిఫ్ ని కలిసి శాలువాలతో సత్కరించారు .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కార్యదర్శిగా.తన నియామకానికి సహకరించిన.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి. షేక్ ఆసిఫ్ కి ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన . వైయస్సార్ పార్టీ కార్యక్రమాలలో సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర పదవి అలంకరించటం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి. రీజినల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామ రెడ్డి కి. జిల్లా పార్టీ అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావుకి ఈ సందర్భంగా వహీద్ ధన్యవాదాలు తెలియజేశారు.రేపటి ఎన్నికల్లోఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ పశ్చిమ లో షేక్ ఆసిఫ్ గెలుపుకి తన వంతు కీలకపాత్ర నిర్వహిస్తూఆసిఫ్ కి గెలుపుకి పూర్తిగా సహకరిస్తానని ఈ సందర్భంగా వహీద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాబోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్. వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ బాజీ షాహిద్ , సత్తార్, ఎస్ కె జాఫర్, షేక్ ఖాజా షేక్ పాషా,నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి

**వలిగొండ: ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలం ఆరూరు గ్రామంలో ఎర్ర మచ్చగిరి గౌడ్ విద్యుత్ షాక్ మరణించడం జరిగింది.బుధవారం అంత్యక్రియలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5,000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేశ,ప్రధాన కార్యదర్శి కుడితాళ కరుణాకర్,దామర అంజయ్య,జినకల మల్లేష్,మొగులయ్య,సాయి గౌడ్,నవీన్ గౌడ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా టాపర్ కి ఘన సత్కారం



**మచిలీపట్నం ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్ఎస్సి 2024 ఫలితాలలో 590 మార్కుల సాధించిన ఏకేటిపి ఎం జి హెచ్ హై స్కూల్, గుడివాడ విద్యార్థి అల్లంపల్లి భాను ప్రసన్న కృష్ణాజిల్లా టాపర్ గా ప్రధమ స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థికి మచిలీపట్నంలోని డీఈఓ ఆఫీసు ఛాంబర్ లో కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా చేతుల మీదగా ఘన సత్కారం జరిగినది. దావా వెంకట నాగేంద్ర ప్రసాద్ , హైదరాబాద్ వారి సహకారంతో టాపర్ 10,000/- పారితోషకమును అందజేయడం జరిగింది. విద్యార్థి తండ్రి అల్లంపల్లి రాంబాబు రోజువారి తాపీ పనులు చేసుకుంటూ, జీవనాన్ని సాగిస్తున్నారు. పేదరికంలో పుట్టిన అల్లంపల్లి భాను ప్రసన్న కు సివిల్స్ రాసి, కలెక్టర్ కావాలనే తన లక్ష్యాన్ని డీఈవో కి తెలియజేసింది. విద్యార్థి వెంపట, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఉమామహేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు దుర్గా ప్రసన్న, హుమేమా సుల్తానా, విద్యార్థి తల్లిదండ్రులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మండల విద్యాశాఖ అధికారి మోమిన్, ఆప్ కాస్ట డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. విద్యార్థికి ఉన్నత చదువుకి అవసరమైన సహాయాన్ని, సహకారాన్ని అందిస్తానని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

# మహిళల పట్ల దురుసు గా ప్రవర్తించిన కండక్టర్!!!



**మచిలీపట్నం ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బుధవారం వేసవి సెలవులు ఒకవైపు ఎన్నికల నామినేషన్ లు ఇంకో వైపు మచిలీపట్నం నుండి విజయవాడ నడిచే వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలిగి మచిలీపట్నం బస్సులు బాగా ఆలస్యంగా నడిచాయి. నాలుగు గంటలు ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారు.మచిలీపట్నం డిపోకు చెందిన నాన్ స్టాప్ బస్ లకు కౌంటర్లో టికెట్లు ఇవ్వకుండా బస్సులు ఇవ్వడం ప్రయాణికులను మరింత ఇబ్బంది పెట్టింది ఆర్టీసీ. ఇది ఇలా ఉండగా వేసవి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఆర్టీసీ బస్సులో టికెట్ల కోసం వేచి చూస్తున్నా సమయంలో ప్రయాణికుల తో కండక్టర్ దురుసు ప్రవర్తన మరింత కలవర పెట్టింది. ఆటోనగర్ బస్ డిపో వద్ద మచిలీపట్నం బస్సులో ప్రయాణికులతో కండక్టర్ వాగ్వాదంకు దిగారు. ఒక మహిళ పట్ల మితిమీరిన మాటలతో విరుచుకు పడ్డారు. కండక్టర్ తీరును తోటి ప్రయాణికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆర్టీసీ లో కండక్టర్ ఉద్యోగం చేస్తు మహిళలతో ఏ విధంగా మాట్లాడాలో ప్రయాణికులతో ఏ విధంగా నడుచుకోవాలో తెలియని వ్యక్తిని నియమించటం పట్ల కొంతమంది మహిళలు పెదవి విరుస్తున్నారు. కండక్టర్ దురుసు ప్రవర్తన పై మచిలీపట్నం డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నారు కొంత మంది ప్రయాణికులు.

# కొల్లు రవీంద్ర....వల్లభనేని బాలశౌరి నామినేషన్లు!!!

**మచిలీపట్నం ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బుధవారం



తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థులుగా బందరు పార్లమెంట్ స్థానానికి వల్లభనేని బాలశౌరి ,మచిలీపట్నం నియోజకవర్గం స్థానానికి కోల్లు రవీంద్ర నామినేషన్ వేశారు. కిలోమీటర్ల మేర



జననీరాజనాల మధ్యన 6 గంటల సమయం పాటు నామినేషన్ ర్యాలీ దిగ్విజయంగా ముందుకు సాగింది. విజయోస్తు అంటూ ప్రజా ఆశీర్వాదం తీసుకునీ ముందుకు సాగిన యాత్ర అశేషమైన జన వాని మధ్యన ముందుకు కదిలింది. మహిళామ్మ తల్లులు ఎక్కడికక్కడ హారతులు ఇస్తూ ఈ విజయ యాత్ర బందరు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది. ఉమ్మడి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం లో నాయకులు కూటమి అభ్యర్థుల విజయాన్ని బలపరుస్తూ పాల్గొన్న అశేష జనవాహినికి అభివాదం చేస్తూ సాగిన నామినేషన్ ర్యాలీ లోఅవినీతిపై అలుపెరగని పోరాటం చేస్తూ మరొక 20 రోజుల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని "కొల్లు రవీంద్ర" "వల్లభనేని బాలశౌరి" ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మొదటిగా కొల్లు రవీంద్ర తన స్వగృహం నందు నడకుదుటి నరసింహారావు, కొల్లు సుబ్బారావు చిత్రపటాలకు నమస్కరించి కుటుంబ సభ్యులతో కలసి ఇంటి వద్ద నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొని.. నామినేషన్ కార్యక్రమానికి వెళ్ళారు. ఇనుకుదురుపేట నాగేంద్ర స్వామి పుట్టలో పాలు పోసి అటు నుండి చిలకలపూడి పాండురంగ స్వామి గుడి, ఉలింగి పాలెం వినాయకుడు గుడిలోనూ, దొంతులమ్మ గుడిలోనూ, తరువాత సుల్తానగరం అభయాంజనేయ స్వామి దేవాలయంలో కొల్లు రవీంద్ర వల్లభనేని బాలశౌరి ,కొనకళ్ళ నారాయణ, బండి రామకృష్ణాలు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతిలిచ్చి అనంతరం ర్యాలీ నిర్వహించారు. నాయకులను ఒకరినొకరు ఆలింగనం చేసుకొని అభినందనలు తెలియజేసుకున్నారు. దిగ్విజయంగా కొనసాగుతున్న ర్యాలీలో చిట్టచివరి వరకు ప్రజలను ఆకట్టుకున్న నృత్యాలు, సాంప్రదాయ వాయిద్యాలు, మేళ తాళాలు, గరగర నృత్యాలు చేస్తూ కార్యకర్తలు పురవీధుల్లో తెలుగుదేశం పార్టీ నినాదాలు చేశారు.అత్యాధునిక ఎల్లో స్నో, పసుపు పేపర్ల యంత్రాల ప్రదర్శనతో పసుపు మయంగా రోడ్డు లు మారాయి.ఉదయం 11 గంటల ముహూర్తానికి కొల్లు రవీంద్ర తరఫున సతీమణి కొల్లు నీలిమ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. రెండవ సెట్టు జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ దాఖలు చేశారు, మూడవ సెట్టు మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు దాఖలు చేశారు. అలానే మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి వల్లభనేని బాలసౌరి తన నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల సంఘ అధికారికి సమర్పించారు.

# బ్యాంకులను మోసం చేసినట్లు ప్రజలను అంత తేలిగ్గా చేయలేరు

■ రెడీమేడ్ నాయకులను పశ్చిమ ప్రజలు నమ్మబోరు ■ కులమతాలకు అతీతంగా ఉండే పశ్చిమలో పెత్తందారులకు చోటులేదు ■ వైసీపీకి ఓటు వేస్తే మరో ఐదేళ్లు సంక్షేమ పథకాలు ప్రజల ఇంటికే వస్తాయి ■ కూటమికి ఓటు వేస్తే కష్టాలుకొనితెచ్చుకున్నట్లే... ■ విజయవాడ పశ్చిమ వైసీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

**విజయవాడ పశ్చిమ: ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బ్యాంకులను మోసం చేసినట్లు ఓటర్లను మోసం చేయడం అంత తేలిగ్గా సాధ్యం కాదని కూటమి అభ్యర్థులు గుర్తుంచుకోవాలని వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. బ్యాంకులను కొల్లగొట్టి ఎన్నికల ముందు డబ్బు మూటలతో వచ్చే రెడిమేడ్ నాయకులను ప్రజలు నమ్మబోరని చెప్పారు. కులమతాలకు అతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవనం సాగించే ఈ పశ్చిమ నియోజకవర్గంలో పెత్తందారులకు చోటు లేదని ఆయన స్పష్టంచేశారు. స్థానిక 45.డివిజన్ కార్పొరేటర్. మైలవరపు మాధురి లావణ్య గారి ఆధ్వర్యంలో ఆసిఫ్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, తమ పార్టీ కార్పొరేటర్లు ఎక్కడికక్కడ స్థానికులకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా అండగా నిలిచారని తెలిపారు. కరోనా కష్టసమయంలో కూడా వలంటీర్లు, తమ పార్టీ నేతలు, కార్పొరేటర్లు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అవసరమైన సాయం చేస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. ఇవాళ ఎన్నికల ముందు తమ స్వార్థం కోసం చంద్రబాబు కూటమి పేరుతో తన ముఠానే ఎన్నికల్లో పోటీకి నిలిపారని, డబ్బును వెదజల్లి గెలవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే పశ్చిమ నియోజకవర్గాన్ని సింగపూర్ చేస్తానని సుజనా చౌదరి చెబుతున్నారని... ఆయన రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు విజయవాడకు ఆయన ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలో ఉండగా, సుజనా చౌదరి కేంద్ర మంత్రిగా ఉండగా విజయవాడకు, పశ్చిమ నియోజకవర్గానికి ఒక్క మంచి పని చేయలేదని, ఇప్పుడు దొంగ హామీలు, మాయమాటలు, డబ్బుమూటలతో గెలవాలని చూస్తున్నారని, అయినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2014లో ఇదే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి 650 హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పినవాటితోపాటు చెప్పనివి కూడా అనేక పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పారు. కూటమి నేతల మాటలు నమ్మి ఓట్లు వేస్తే ఐదేళ్లు నేతలు ఢిల్లీ హైదరాబాద్‌లో ఉంటారని, మళ్లీ ప్రజలు కష్టాలు కోరితెచ్చుకున్నట్లేనని, నరకం అనుభవించాల్సి ఉంటుందన్నారు. వైసీపీకి ఓటు వేస్తే గెలిస్తే మరో ఐదేళ్లు ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు వస్తాయని, తమ పార్టీ కార్పొరేటర్ నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి నిరంతరం ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న వైసీపీకి ఓటు వేయాలని, స్థానికులమైన తనతోపాటు కేశినేని నానీని ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిపించాలని ఆసిఫ్ కోరారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు.....బాపతి కోటిరెడ్డి. మైలవరపు దుర్గారావు.నాయకులు. ముత్త వాసు.ముత్యాల రాంబాబు.గుండు



లక్ష్మి.దావాలా బుజ్జి.కిరణ్.లక్ష్మణ్. మళ్లీ రెడ్డి.సుంకర నారాయణ.లింగయ్య. బట్టి పార్టీ శివ.శీను.భాను.గురువయ్య.రాజేష్. ఆర్కే రెడ్డి.రాళ్లపల్లి లక్ష్మి. సల్మా సుల్తానా.నాగపావని.స్రవంతి.శ్రీ దుర్గతదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రమా జన సంద్రమా

## ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కు జననీరాజనం



**కనిగిరి ఏప్రిల్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి కనిగిరి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కు బుధవారం జన ప్రభంజనం తో ర్యాలీగా అమరావతి గ్రౌండ్స్ నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలతో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కేటీఆర్ స్కూలులో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, ఒంగోలు బస్టాండ్ లో ఉన్న మస్జీదులో, పామూరు బస్టాండ్ సెంటర్లో గల చర్చి, శంఖవరం ఆంజనేయస్వామి, కొత్తూరు అభయాంజనేయ స్వామి దేవస్థానాలలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్ లో ర్యాలీ కోసం వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఉగ్ర నరసింహారెడ్డి తల్లి రత్తమ్మ ఆశీర్వాదం తీసుకుని నామినేషన్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ



ప్రారంభం కాగా ఉగ్ర నరసింహారెడ్డి శ్రేణులకు అభివాదం చేస్తూ ఉత్తేజ పరుస్తూ కొనసాగారు. ర్యాలీ జనసంద్రమై సాగింది. అడుగడుగున ఉగ్ర నరసింహా రెడ్డికి మహిళలు, శ్రేణులు, అభిమానులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. పామూరు బస్టాండ్ సెంటర్ కూడలిలో భారీ గజమాలవేసి స్వాగతం పలికారు. పామూరు బస్టాండ్ సెంటర్లో ఉగ్ర నరసింహారెడ్డి కుమార్తె ఊహ శ్రీ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. తనకు తన తమ్ముడు జయసింహారెడ్డికి పిన్న వయస్సు నుండే నాన్న అయిన ఉగ్ర నరసింహారెడ్డి అందుబాటులో ఉండక కుటుంబానికి దూరంగా ఉన్నారు. బర్తడేలు అమ్మ.. నాన్న పెళ్లి రోజు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలకు ఇంటికి రావాలని కోరితే కనిగిరిలో ఐ క్యాంపు ఉంది.. నాయకులతో ఉన్నాను.. కనిగిరిలో ఉండాల్సి ఉంది అంటూ ఇలా చెబుతూ మాకు దూరమై కనిగిరి ప్రజల సేవలో నిమగ్నమయ్యారు అని చెప్పారు. గత వారం రోజులుగా కనిగిరిలో చేపట్టిన ప్రచారంలో నాన్న సేవలు మాకన్నా కనిగిరికే ఎక్కువ అవసరం ఉందని అర్థమైందని అన్నారు. ఆ విధంగా 15 సంవత్సరాలుగా కనిగిరి ప్రాంత ప్రజల యోగక్షేమాలే నాన్నకు ఆశీర్వచనాలయ్యాయని ఊహ శ్రీ పేర్కొన్నారు. అనంతరం ఉగ్ర నరసింహారెడ్డి కి అభిమానులు విక్టరీ సింబల్ చూపుతూ అభివాదం చేశారు. ఉగ్ర నరసింహారెడ్డి తరఫున కుమార్తె ఊహ శ్రీ, కుమారుడు జయసింహారెడ్డి తదితరులు నామినేషన్ వేశారు.

# ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కు తరలిన దారపనేని మిత్రమండలి



**కనిగిరి ఏప్రిల్ 24 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మిత్రమండలి సారథ్యంలో ఎన్డీఏ కూటమి కనిగిరి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి శ్రేణులు. టిడిపి జెండా ఊపి కాన్వాయ్ ను ప్రారంభించిన తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల మాల కొండయ్య (పెద్దాయన) మిరియం సుబ్బరాయుడు బ్రదర్స్, దారపనేని రాజేంద్ర ప్రసాద్, చెనికల మల్లికార్జున,దారపనేని దేవరింటి కృష్ణ, నూతంగి నారాయణ బ్రదర్స్ , నూతంగి లక్ష్మీనారాయణ, నూతంగి సూర్యనారాయణ, నూతంగి నరసింహారావు,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు, మాజీ ఉప సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, బొడ్డు వెంకటేశ్వరరావు, గడుపుటీ వెంకటేశ్వరరావు, మానం మల్లికార్జున రావు, బొడ్డు సుధాకర్ బ్రదర్స్, మానం రంజిత్ కుమార్, ఇర్ల రాజా, రమేష్, వెంగళరావు, వెంకటేష్, శ్రీను, బండారు వెంగయ్య, ఇర్ల జంగమయ్య, చెరయ్య, తాళ్లూరి బ్రదర్స్, తాతపూడి బ్రదర్స్, టిడిపి శ్రేణులు డాక్టర్ఉగ్ర నరసింహారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

## 150 మంది నిందితుల పై కేసు నమోదు 120 మంది అరెస్టు ఎనిమిది వందల నలభై మంది బైండోవర్



**తొర్రూరు ఏప్రిల్ 24( వార్తా ప్రభ)**పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు విస్తృతస్థాయిలో దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎక్సైజ్ పరిధిలోని వివిధ మండలాలలో విస్తృతస్థాయిలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పలువురుపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు తెలిపారు. బుధవారం తొరూర్ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అంజాన్ రావు మాట్లాడుతూ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు సారాధ్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎక్సైజ్ స్టేషన్ , స్పెషల్ ఆఫీసర్ ఆర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పరిధిలోని నాటుసారాయి నిర్మూలనకు విస్తృత దాడులు నిర్వహించటం జరిగిందని డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అన్నారు. తొర్రూరు స్టేషన్ పరిధిలోని దుబ్బ తండా, తానియా తండా, తుల్య తండా, సామార్చకుంట తంకా.. గుండెపూడి, వీరారం, జరుపుల తండా, తావుల తండా, జలావత తండా, జండాల తండా, బాత్తల తండా, ఆకసీట్, మేత్య తండా, దేఖ్య తండా, తూర్పు తండా, చారితండా, పడనుటి గూడెం గ్రామాలలో మొత్తం టీములుగా విడిపోయి నాలుగు మండలాలలో దాడులు నిర్వహించి 24 వ్యక్తులపై కేసులు నమోదు చేసి, 14 మందిని అదుపులోకి తీసుకొన్నామని తెలిపారు. మరియు 140 లీటర్ల నాటుసారాయిని,500 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకొని,10,20 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు మొత్తం కేసులు 150 నమోదు చేయడం జరిగిందన్నారు.120 అరెస్ట్ చేశామని,1150 లీటర్ల నాటు సారాయి,35150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని,2280 కిలోల బెల్లం,210 కిలోల పటిక, 563 లీటర్ల మద్యం,17 ద్విచక్ర వాహనంలు,స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.అదేవిధంగా 840 మందిని ఎమ్మార్వో ముందు బైండవర్ చేశామని,మొత్తం స్వాధీనం చేసుకున్న విలువ 59 లక్షల 30 వేయులు ఉంటుందని డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు తెలిపారు. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఏఈఎస్ ఆర్ ప్రవీణ్,ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్,పాలకుర్తి సీఐ సంతోష్ రెడ్డి,మహబూబాబాద్ సిఐ చిరంజీవి,గూడూర్ సిఐ బిక్షపతి,డిటిఎఫ్ సిఐ నీరజ,ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వరరావు,వరంగల్ అర్బన్ సీఐ,తొర్రూర్ ఎస్సై తిరుపతి,అనిల్,డిటిఎఫ్ ఎస్ఐ కిరీటి,మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# బీ- ఫామ్ అందుకున్న చింతమనేని



**శ్రీకాకుళం ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)-** దెందులూరులో సీట్ పై జరిగిన ప్రచారాలకు ఎట్టకేలకు తెర పడింది. కూటమి తరపున దెందులూరు టిడిపి అభ్యర్థిగా చింతమనేని ప్రభాకర్ కు బీ - ఫామ్ అందచేసారు పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు. పార్టీ ఆదేశాల మేరకు శ్రీకాకుళం పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు గారిని కలిసిన చింతమనేని ప్రభాకర్ అధ్యక్షులు వారి చేతుల మీదుగా బీ - ఫామ్ అందుకున్నారు. ఇప్పటికే దెందులూరులో తన నామినేషన్ దాఖలు చేసిన చింతమనేని ప్రభాకర్, రేపు ఉదయం బీ ఫామ్ ను ఎన్నికల అధికారికి అందించనున్నారు.

# సర్నాల తిరుపతిరావు ప్రచారంలో స్థానిక నేతల ఆత్మీయ స్వాగతం



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్సీపీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఆత్మీయ స్వాగతం లభిస్తుంది. స్థానిక నేతలు ఆప్యాయంగా ఆయనను తమ ఇండ్లలోకి ఆహ్వానించి,మద్దతుగా నిలుస్తున్నారు.బుధవారం నాడు 26,27,28వ వార్డులు పర్యటనలో భాగంగా స్థానిక 28వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు అవులూరి వెంకట రామి రెడ్డి ఇంట్లో ఆయనకు ఘన స్వాగత లభించింది. ఆత్మీయనేతకు స్వాగతం పలికి స్థానిక నేతలు ప్రజలు ఒక్కొక్కరిగా పరిచయం చేసుకుంటూ మనలో ఒకడు మనకోసం ఒకడుగా సర్నాల తిరుపతిరావుకు అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ స్థానిక నాయకులు అందరూ ఏకతాటిపై నడవడం విశేషం.

# జూనియర్ ఇంటర్ ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన గ్రీష్మ

## పలువురు అభినందనలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 : వార్త ప్రభ (ప్రతినిధి)**కొత్తగూడెం,రాష్ట్ర ప్రభుత్వం విడుదల



చేసిన జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో కొత్తగూడెం పట్టణానికి చెందిన చుంచుపల్లి ఏఈగా పనిచేస్తున్న జి .నరసింహారావు కుమార్తె పట్టణంలో గల శ్రీ నలంద జూనియర్ కళాశాల నందు చదువుతున్న జి . గ్రీష్మ కు ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించడం పట్ల కాలేజీ యాజమాన్యంతో పాటు ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల అధ్యాపక బృందంతోపాటు తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతో మంచి మార్కులు సాధించానని ఆమె అన్నారు . గ్రీష్మను పలువురు అభినందించారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188



# డిఎన్ఆర్ ఆధ్వర్యంలో 200 మంది జనసేన,టిడిపి కార్యకర్తలు,వైసీపీలో చేరిక.

## డిఎన్ఆర్ అంటేనే, అభివృద్ధి అనే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా,డిఎన్ఆర్.



**కైకలూరు ఏప్రిల్ 24 (వార్తా ప్రభ)** రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,సతీమణి దూలం వీర కుమారి కైకలూరు మండలం ఆటపాక పంచాయతీ పరిధిలో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పర్యటిస్తుండగా కైకలూరు వైస్సార్సీపీ శాసన అభ్యర్థి దూలం నాగేశ్వరరావు,వారితో పాటు పాల్గొన్నారు. గ్రామం నుంచి జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై గ్రామ నాయకుల ఆధ్వర్యంలో 200 మంది జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పార్టీలను వీడి శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, సమక్షంలో వైస్సార్సీపీ లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం తెలిపి డిఎన్ఆర్ అంటేనే అభివృద్ధి అనే విధంగా గత 40 సంవత్సరములుగా ఏ నాయకుడు చెయ్యని విధంగా ఈ ఆటపాక గ్రామమును జగన్ సహాయంతో అభివృద్ధి పరిచామని సుమారు 500 మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, పోసిషన్ పత్రాలు అందించి వారు ఇళ్ళు నిర్మించు కొనుటకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చెయ్యటమే కాకుండా 2.80 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీ లను నిర్మించామని, నాయకులకు, కార్యకర్తలు రేపు రాబోవు కాలంలో మీకు అండగా ఉంటానని, మీరంతా పార్టీకి అండగా ఉండండి.మీ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేద్దామని తెలిపారు. అనంతరం వారి సతీమణి దూలం వీర కుమారి తో పాటు ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు అయిన నాకు మీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి దీవించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రములో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, కైకలూరు ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, కైకలూరు పిఏసియస్ అధ్యక్షులు పంజా రాంబాబు, గోపవరం సర్పంచ్ ఉలిసి వసంత కుమారి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల్లో నేనొకడిని పశ్చిమ బీసీ స్వతంత్రఎమ్మెల్యే అభ్యర్థి శీరం నాగమల్లేశ్వరరావు



**విజయవాడ వశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వే 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో ఒక నియోజకవర్గంలోమినహాయించి బీసీలకు ఎక్కడా కూడా ప్రముఖ రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులు బీసీ కులాలకు చెందినటువంటి వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వలేదు. కావున జాతీయ బీసీ సంక్షేమం సంఘంలో బీసీ కులానికి చెందిన.జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు శీరం నాగమల్లేశ్వరరావు నేను విజయవాడ పశ్చిమ నియోజకవర్గము నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సీరం సాగమల్లేశ్వరరావు తెలిపారు. పశ్చిమలో అన్ని పార్టీలలో ఉన్న మన బీసీ రాజకీయ నాయకుల భవిష్యత్తు కోసం బీసీల హక్కులుసాధించుకునేందుకు, ఈ అధికార పార్టీ ప్రభుత్వం బీసీలకు నిధులను కార్పొరేషన్ ఏర్పాటు చేసి మోసం చేస్తున్నారు.. ఇక మీదట బీసీలకు రావాల్సిన అన్ని రాయలసీలు వచ్చే విధంగా కృషి చేస్తానని. మన నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల తరుణంలో బీసీ ఓట్లు లక్ష ఉన్న మనం,ఐక్యంగా ఉండి ఓట్లు మన బీసీ అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు ముద్ర లు వేసి గెలిపించవలసిందిగా. ప్రార్థిస్తున్నాను.. మీ బీసీలో ఒకడిని శీరం. నాగమల్లేశ్వరరావు

# బీజేపీ పెద్దన్న పాత్ర పోషించాలి

## పశ్చిమ విజయం కోసం అందరూ కలిసి పని చేయాలి
## బూత్ కమిటీ కార్యకర్తలకు సుజనా దిశా నిర్దేశం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బీజేపీ కార్యర్తలు పెద్దన్న ప్రాత పోషించాల్సిన అవసరం ఉందని పార్టీ కార్యకర్తలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి సుజనా చౌదరి దిశా నిర్దేశం చేశారు. భవానీపురం బీజేపీ కార్యాలయంలో జరిగిన బూత్ కమిటీ కార్యకర్తలను ఉద్దేశించి సుజనా మాట్లాడారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ టీడీపీ, జనసేన కార్యర్తలను కలుపుకుపోతూ పనిచేయాలని సూచించారు. పార్టీ పరంగా ఎవరికి ఏం చేయాలో తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. కమలం–సైకిల్ కాంబినేషన్ ను నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేయాలని, అందరూ కలిసిమెలిసి పనిచేయాలని హితబోధ చేశారు. మహిళల సంక్షేమం మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీరామ్, బీజేపీ సీనియర్ నేత శేఖర్ జీ, బీజేపీ నేతలు సోమినాయుడు, యామిని, టీడీపీ నేతలు ఎమ్మెస్ బేగ్, జనసేన నాయకురాలు రజనీ తదితరులు పాల్గొన్నారు.



# మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేయడం అందర బాధ్యత

## 2030 కల్ల మలేరియాను నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం – డాక్టర్ పి స్పందన



**కొత్తగూడెం ఏప్రిల్ 24 ( వార్తా ప్రభ ప్రతినిధి):**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ భద్రాద్రి కొత్తగూడెంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణా కేంద్రము ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవము ఏప్రిల్ 25వ తారీకు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని మలేరియా పోగ్రామ్ అధికారిణి డాక్టర్ పి స్పందన అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేయడం అందరూ బాధ్యత అని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని దోమలు ఎలా వ్యాప్తి చెందుతాయో వారు వివరించారు దోమలు మూతలు లేని నీటి నిల్వలో మాత్రమే గుడ్లు పెడతాయిఅవి పెరిగి పెద్దవై ఇంటిలోపలకు ప్రవేశించి మనిషి రక్తము పిలుస్తాయని తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు బోధకాలు వ్యాధుల వ్యాధిగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు వ్యాపించగలవు. అనాఫిలిస్ దోమ – మలేరియా జ్వరం ,ఏడీస్ దోమ ద్వారా డెంగ్యూ చికెన్ గున్యా ,క్యూలెక్స్ దోమ ద్వారా బోదకాలు, మెదడువాపు వ్యాప్తి చెందుతాయని ఈ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుందాము. అన్నారు దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా చూసుకోవాలని దోమల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగతముగా కుటుంబ పరంగా తీసుకోవలసిన చర్యలు ఇంటి పరిసరాలలో నీరు నిలువ వుండే ప్రదేశాలను గుర్తించి, వాటిని తొలగించాలని,పనికిరాని పాత్రలు, టైర్లు పగిలిపోయిన బకెట్లు, తొట్లు కొబ్బరి బోండాలు ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్ల మీద మూతలు పెట్టాలి. ఇంటి పై కప్పుల పైనా, టెర్రస్లు, సన్ షెడ్లపైనా నీరు నిలవకుండా చూడాలి. ప్రతిరోజు డ్రై డేగా, పొడి దినముగా పాటించి, నీటి నిలువలు అన్ని శుభ్రపరచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలి.ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ సంచులు, కప్పులు, గ్లాసులను ఇంటి ముందు మురికి కాల్వలో వేయకూడదు.సెప్టిక్ ట్యాంకుల గాలి గొట్టాలకు, నైలాను జాలిని కట్టుకునుట, ఇంటి కిటికీలను, గుమ్మాలకు జాలి, మేస్ అమర్చాలి.దోమ తెరలను వాడటము అలవరచుకోవాలి.నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్ను వినియోగించడం.సమాజపరంగా తీసుకోవలసిన చర్యలు:గ్రామములోని వీధులన్నీ శుభ్రముగా వుంచి, మురుగు కాలువలు, డ్రైనేజీలు, చెత్తా చెదారము తొలగించాలి.వర్షాలకు ముందు తరువాత మురికి కాలువల్లో పూడిక తీత చేపట్టాలి.వ్యాధులు ప్రబలినపుడు, స్థానిక ఆరోగ్య సిబ్బందికి వెంటనే తెలియజేసి సలహాలు సూచనలను తీసుకొని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు

# ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

## రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి సమరం




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ సమరం అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఓటు అవగాహనా ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశం భారతదేశమన్నారు. 144 కోట్ల జనాభా కలిగిన దేశంలో పెద్ద



ఎత్తున ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ఎన్నుకోవటం ఈ దేశం గొప్పతనమన్నారు. అటువంటి భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది వంటిందని చెప్పారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోంటం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ యు శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో నిర్లిప్తతను తొలగించి ఓటింగ్ శాతాన్ని పెంచడంలో విస్తృత ప్రజా భాగస్వామ్యం అవసరమన్నారు. పవిత్రమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. మే 13న పోలింగ్ జరగనుందని ఆ రోజు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇప్పుడు ఓటరుకు సమస్త సమాచారంతో క్యూఆర్ కోడ్ ఓటర్ ఇన్ఫరేషన్ స్లిప్ (వీఐఎస్) అందించడం జరుగుతుందన్నారు. తొలుత ర్యాలీని కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు ప్రారంభించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎల్ఎన్ రెడ్డి, నగరపాలకసంస్థ అడిషనల్ కమిషనర్ కీర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.

# నేడు మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరనున్న పోతిన వెంకటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు (నేడు) గురువారం బీజేపీ లో చేరడానికి ముహూర్తం ఖరారైంది. ఐదు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి సి సి ప్రచారదళ్ ఉపాధ్యక్షులు పోతిన వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెల్సిందే. ఐతే ఆయన కమలం రెక్కల్లో చేద తీరాలనుకొన్న నిర్ణయం గురువారం కార్యరూపం దాల్చుతుంది.పోతిన జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఉపాధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి తనయుడు, మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్నారు.

# నారా లోకేష్ సమక్షంలో టిడిపిలోకి వలసల పరంపర




**అమరావతి :ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందన్న సంకేతాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపిలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. రాజమహేంద్రవరానికి చెందిన బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఛైర్మన్ వీఏఆర్ కే ప్రసాద్ (అమ్మా ప్రసాద్) లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ప్రసాద్ కు యువనేత లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అమ్మా ప్రసాద్ వైసీపీ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా పనిచేశారు. వైసీపీ విధానాలు నచ్చక పార్టీకి, తన పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెరసంఘ నేత పల్లపు శివరామకృష్ణ, పాదాల మధు, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ ఖాన్, కాటమాల అశోక్, మహమ్మద్ రఫీ బుధవారం టిడిపిలో చేరారు. వారందరికీ లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు.

# తిరుమూరు గ్రామంలో బిజెపి పార్టీ ప్రచారం వాకాడు బిజెపి నాయకులు

**వాకాడు :ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాకాడు బుధవారం మండలంలోని తిరుమురు గ్రామంలో భారతీయ జనతా పార్టీ వాకాడు మండల నాయకులు కేవల్లి ప్రసాద్ పి కృష్ణయ్య వాకాటి సంపత్ కుమార్ మీ జూరు కిషోర్ వెంకటయ్యలు ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపి అభ్యర్థి కరపత్రాలను ఇచ్చి ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అదేవిధంగా భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఎంపీ అభ్యర్థి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు ను తామర పుష్పం పై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను ఇచ్చి ఓట్లను అడుగుతూ మోడీ గారు సంక్షేమ పదా లను తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు

# సామాన్యుడికి అండగా కొండపల్లి ప్రజలు సిద్ధం......!

## ప్రతి పేదవాడికి సంక్షేమమే లక్ష్యం.....!
## కొండపల్లిలో సర్నాల తిరుపతిరావు ఇంటింటి ప్రచారం





**ఇబ్రహీంవట్నం ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్సీపీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కొత్త జోష్ తో ఒకవైపు సీనియర్ నాయకులు మరో వైపు యువ నాయకులు... ఇంకోవైపు మహిళ సైన్యం తో సిద్ధమయ్యారు.కొండపల్లిలో ఉన్న వర్గ విభేదాలు పక్కన పెట్టి అందరూ ఒక తాటి పైకి వచ్చి సరికొత్త ఉత్సాహంతో ప్రచారంలో పాల్గొంటున్నారు.అందరి కలయిక ఉత్సాహంతో కార్యకర్తలు నయా జోష్ వచ్చి వారు కూడా స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. కొండపల్లి 26, 27,28ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని ఆ లక్ష్యం నెరవేర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తమవంతు కృషిగా సామాన్యుడిగా అండగా నిలిచి గెలిపించుకుంటామని సందర్భంగా వారు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి చేసుకున్నందుకు మహిళలంతా సిద్ధంగా ఉన్నారని, అందుకు విస్తృత ప్రచారం చేసేందుకు మహిళా సైన్యం సిద్ధమైందని తెలిపారు.మహిళలను మహారాణులుగా చూడాలని జగన్ ధ్యేయమని అందుకు ప్రతి ఒక్క మహిళ తన పూర్తి మద్దతును తెలుపుతున్నారని అన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులపై డాక్టర్ ఎన్టీటిపిఎస్ కన్ను

## ఎన్టీటీపీఎస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
## – ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ముస్లింల పురాతన సమాధులను తవ్వి ఆక్రమణ కోసం జేసీబీలతో చదును చేసిన ఎన్టీటీపీఎస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా డిమాండ్ చేశారు. కొండపల్లి పట్టణంలోని సర్వే నంబర్ 459/4లో ఎన్టీటీపీఎస్ యాజమాన్యం అక్రమంగా చదును చేసిన 4.70 ఎకరాల ముస్లింల పురాతన సమాధులను వక్ఫ్ బోర్డు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల మనోభావాలు దెబ్బతినే విధంగా ముస్లింల సమాధులు తొలగించి చదును చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాధులను తవ్విన జేసీబీలను వెంటనే సీజ్ చేయాలని కోరారు. ప్రభుత్వ సంస్థలే ఆక్రమణలకు పాల్పడితే ప్రభుత్వ భూములు ఇంకెక్కడ మిగులుతాయని ప్రశ్నించారు. ఎన్టీటీపీఎస్ యాజమాన్యం ఇష్టానుసారంగా వక్ఫ్ బోర్డు భూములను, సమాధులను సైతం ఆక్రమించి భవనాలు నిర్మించిందన్నారు. గతంలో సర్వే నంబర్ 428లో సమాధులపై ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్, క్వార్టర్స్, డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించి 40 సంవత్సరాల నుంచి అక్రమంగా అనుభవిస్తున్నారని ఆరోపించారు. వీరిపై వక్ఫ్ బోర్డు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాది మహ్మద్ అలీ జిన్నా, వక్ఫ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థి విజయం కోసం కామినేని శ్రీనివాస్ తనయుడు వేణుగోపాల్, కొడాలి వినోద్ ఇంటింటా ప్రచారం.



**ముదినేపల్లి ఏప్రిల్ 24 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం,ముదినేపల్లి మండలం,గురజ గ్రామంలో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి కొడాలి వినోద్, మరియు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ తనయుడు కామినేని వేణుగోపాల్ ( బాబీ ) గ్రామంలో డోర్ టూ డోర్ తిరుగుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ గత కొంతకాలంగా క్యాస్ట్ సర్టిఫికెట్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీకు సర్టిఫికెట్లు ఇప్పిస్తాం, అని హామీ ఇచ్చారు.అలాగే వారి ఓట్లను కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కమలం గుర్తు పై ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ సైకిల్ గుర్తు పై ఓటు వేసి వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోటప్రోలు కృష్ణ , క్లస్టర్ ఇంఛార్జి కామినేని వెంకటేశ్వరరావు ,బూత్ కన్వీనర్ చెడిక పవన్,పుట్టా రామకృష్ణ,తెలుగుదేశంపార్టీ నాయకులు అడుసుమిల్లి రాము ,వీరిశెట్టి కొండా గారు,నాగరాజు, మరియు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10 వ తరగతి ఫలితాల్లో హనుమాన్ జంక్షన్ కే వన్నె తెచ్చిన బెక్కం సాయి యశస్విని



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ 10వ తరగతి ఫలితాలలో అటు దెందులూరు నియోజకవర్గం, ఇటు గన్నవరం నియోజక వర్గాల్లో హనుమాన్ జంక్షన్ అప్పనవీడు కు చెందిన అడ్వకేట్ బెక్కం వేంకటేశ్వరరావు కుమార్తె బెక్కం సాయి యశస్విని 595 మార్కులు సాధించి విజయఢంకా మోగించింది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి చైతన్య టెక్నో స్కూల్ ఉపాధ్యాయులకు సాయి యశస్విని తండ్రి బెక్కం వేంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి దంపతుల ఇంటి వద్ద విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విజయానికి చిహ్నంగా యశస్విని చేత తల్లితండ్రులు బెక్కం వేంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి టెక్నో స్కూల్ ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీపూరి రాజేష్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం సాయి యశస్విని అని ప్రశంసించారు. తల్లితండ్రులు బెక్కం వేంకటేశ్వరరావు, శ్రీ లక్ష్మీ దంపతులను అభినందించారు. ప్రతి సంవత్సరం సాధించిన మార్కులను అధిగమిస్తూ ఈ ఏడాది కూడా మండలంలో నే కాకుండా గన్నవరం, దెందులూరు నియోజకవర్గాల్లో అత్యధిక మార్కులను సాధించి శ్రీ చైతన్య పాటశాలకు ఎవరు పోటీ లేరని సాయి యశస్విని నిరూపించిందని అన్నారు. ఈ సభలో ఎజియం ఎస్ .పార్థసారథి , డీన్ రహీమ్ , సి బ్యాచ్ ఇన్చార్జి మురలీకృష్ణ , అకడమిక్ కో ఆర్డినేటర్ వేంకటేశ్వరరావు , అర్ ఐ ఉదయ భాస్కర్ , ప్రైమరీ ఇన్చార్జి చినరంగ , ప్రీప్రైమరీ ఇన్చార్జి రత్న , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైలవరం పట్టణంలో యువనేత వసంత ధీమంత్ సాయి ఎన్నికల ప్రచారం



**మైలవరం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో యువనేత వసంత ధీమంత్ సాయి బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, జనసేన పార్టీ లు బలపరిచిన తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)లను గెలిపించాలని, సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధీమంత్ ఎన్నికల ప్రచారంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు కార్యకర్తలతో పాటు తెలుగుయువత ఐటిడిపి టిఎన్ఎస్ఎఫ్ నేతలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదో తరగతి ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 599/600 సాధించిన వెంకట నాగ సాయి మనస్వి



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** మన కృష్ణా మిల్క్ యూనియన్ - విజయ డైయిరి సేల్స్ ఏజెన్సీ కలిగి ఉన్న నూజివీడు నియోజకవర్గ రమణక్కపేట వాస్తవ్యులు ఆకుల ప్రసాద్ ఏకైక కుమార్తె ఆకుల వెంకట నాగ సాయి మనస్వి 2024 సం" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదో తరగతి ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 599/600 సాధించటం జరిగింది. మనస్వి విజయని హరిషిస్తు కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు గారు అభినందించారు మరియు వెంకట నాగ సాయి మనస్విని సత్కరించడం జరిగింది , సేల్స్ డిజిఎం లక్ష్మణ్ గారు కూడా ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు, వారి తల్లిదండ్రులు చాలా ఆనందించారు, ఇలాంటివి భవిష్యత్తులో మరెన్నో సాధించాలని చైర్మన్ గారు ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో వెస్ట్ కృష్ణ సేల్స్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు గారు మరియు సేల్స్ సూపర్వైజర్ చంద్రశేఖర్ గారు మరియు సాయి గారు పాల్గొన్నారు.ఖ

## మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు

(మొదటిపేజీ తరువాయి)

చెయ్యను. వాటినీ పూర్తి చేస్తాం. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది. గతంలో మన ప్రభుత్వంలో పేదవారి కోసం టిడ్కో ఇళ్లు నిర్మించాను. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత నేను కట్టించిన ఇళ్లకు రంగులేసుకున్నాడే తప్ప మీకు ఇవ్వలేదు. డబ్బులు కట్టిన వాళ్లకు టిడ్కో ఉచితంగా ఇచ్చే బాధ్యత తనదన్నారు.

**వృద్ధులకు రూ.4 వేలు...దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్..** వైసీపీ ప్రభుత్వం పెన్షన్లతో శవరాజకీయాలు చేస్తోంది. పెన్షన్ రూ.200 నుంచి రూ.2,000కు పెంచి సంక్షేమానికి టీడీపీ నాంది పలికింది. మన ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా 1వ తేదీన ఇంటి వద్దకే వచ్చి రూ.4000 లు పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్,మే, జూన్ నెలలవి కూడా కలిపి పెంచిన పింఛను జూలైలో ఇస్తా. దివ్యాంగులకు రూ.6000 ఇస్తాం. గౌరవ వేతనాన్ని వాలంటీర్లకు రూ.10 వేలకు పెంచుతాం. నరేగా పనుల్లో కూడా స్కామ్ జరుగుతోంది. పేదవాళ్లు జీవనోపాధి కోసం నరేగ పనులు చేసుకుంటారు. ఎండాకాలంలో మామూలు సమయం కంటే 40 శాతం కూలీని మా హయాంలో పెంచాం. నరేగాలో మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చి పేదవారికి అండగా ఉంటాం.

**శ్రీకాకుళం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు..** మత్స్యకారుల కోసం మినీ జెట్టీలు ఏర్పాటు చేస్తా. ఇక్కడ స్టేడియం కట్టిస్తా. పాలకొండ రోడ్డు, ఔటర్ రింగు రోడ్డు నిర్మిస్తాం. శ్రీకాకుళంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కులు సమస్యను పరిష్కరిస్తాం. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాది. రాష్ట్రంలోనే తలసరి ఆదాయం తక్కువ వచ్చే జిల్లా..ఎక్కువ వలసలు వెళ్లే జిల్లా ఇది. యుద్ధానికి మేము సైతం సిద్ధమని ప్రాణాలు సైతం త్యాగం చేసే ఘనత శ్రీకాకుళం ప్రజలది. శ్రీకాకుళం జిల్లా అంటే త్యాగాలకు గడ్డ. అన్ని కులాలకు, అన్ని వర్గాలకు, ప్రాంతాలకు న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీది. ఈ రోజు ఈ కూటమి పార్టీలది కూడా ఒకటే నిర్ణయం రాష్ట్రాన్ని బాగు చేయాలి.

# నామినేషన్లు వేసిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు

- మరో సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన ఎమ్మెల్యే వసంత
- భారత చైతన్య యువజన పార్టీ తరుపున నామినేషన్ వేసిన భూలక్ష్మి




**మైలవరం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలలో భాగం గా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు,బిసివై పార్టీ అభ్యర్థి తమ నామినేషన్ పత్రాలను బుధవారం మైలవరం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ కి సమర్పించారు.ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రి లో నివాసం ఉంటున్న ముప్పసాని భూలక్ష్మి భారత చైతన్య యువజన పార్టీ నుంచి 2 సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.జి.కొండూరు మండలం జి. కొండూరు గ్రామంలోని చెరువు బజార్ లో ఉంటున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పులిపాక ప్రకాష్ బాబు %లా/రా% పులిపాక థామస్ (లేటు) స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.మైలవరం మండలం చంద్రగూడెం గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థిగా ప్రత్తి సాయి దాశరథి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.మరో స్వతంత్ర అభ్యర్థి ఎన్టీఆర్ జిల్లా, ఏ.కొండూరు తండా కు చెందిన భూక్యా కోటేశ్వరరావు(ఎస్టీ) 2 సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం ఆయన అనుచరుల ద్వారా మరో సెట్ నామినేషన్ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ కి సమర్పించా రు.

## భానుడి భగభగ...నిర్మానుష్యంగా రోడ్లు



**మైలవరం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** సూర్యుడి ప్రతాపంతో మైలవరం పట్టణంలో రహదారులు జనసం చారం లేక నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి గత కొన్ని రోజులుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతకు ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రావడానికే భయపడిపోతున్నారు.దీంతో అనునిత్యం రద్దీగా ఉండే నగర పంచాయతీ రహదారులపై జనసంచారం కన్పించడంలేదు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలి

- పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య ఉన్న సందిగ్ధతను ఎన్నికల కమిషన్ తొలగించింది
- ఉద్యోగులు ఓటు ఎక్కడ ఓటు ఉన్నా సరే, వారు పనిచేస్తున్న ప్రాంతంలో సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసే ఫేసిలిటేషన్ సెంటర్ లో ఓటు వేసేలా సౌకర్యం
- ఉద్యోగులు ఓటు హక్కును కోల్పోకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించాలి
- ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు తెలంగాణ మాదిరి ప్రత్యేకంగా ఒక రోజు స్పెషల్ సి.యల్ మంజూరు చేయాలి

**విజయవాడ ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఏపీ రెవెన్యూ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కే రమేష్ కుమార్, పలిశెట్టి దామోదర్ రావు కోరారు. ఈ మేరకు వారు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 20వ తేదీన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు వినియోగంపై ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, ఏపీజేఏసీ అమరావతి వినతిపత్రం సమర్పించగా ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ పై స్పష్టమైన మార్గదర్శకాలు జారి చేసిందన్నారు. ఎన్నికల విధులకు కేటాయింపబడిన ఉద్యోగులందరూ వారి వారి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిధిలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 పూర్తీ చేసి సమర్పిస్తే, తదుపరి వారికి ఫెలిసిలిటేషన్ సెంటర్ లో ఓటు వేసుకునే వెసులుబాటు కల్పిస్తుందన్నారు. ఇప్పటి వరకు కొంతమంది అధికారుల మధ్య ఉన్న ప్రధానమైన సందిగ్ధత అంటే ఉద్యోగులు ఎక్కడ ఓటు ఉన్నా సరే, వారు పనిచేస్తున్న ప్రాంతంలో వారి వారి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిధిలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఓటు వేసేలా సౌకర్యం కల్పిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినందుకు ఎన్నికల ప్రధాన కమిషనరకి ధన్యవాదాలు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి పక్షాన తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వ జీవో మాదిరి, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల విధులకు హాజరయ్యే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు అందరికీ కూడా మే మొదటి వారంలో ప్రత్యేకంగా ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు చేయాలనీ కోరారు. ఈ నెల 26 వ తేదీ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులకు చివరి తేదీ కాగా, మే మొదటి వారంలో వారి పోస్టల్ బ్యాలెట్ ఓటును ఫెసిలిటేషన్ సెంటర్ లో వినియోగించుకునే అవకాశం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఎవ్వరూ వారి ఓటుహక్కును వృధా చేసుకోకుండా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఏపిజేఏసి అమరావతి , ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర కమిటి తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు ఏపిజేఏసి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, సహా చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, కోశాధికారి వి.వి. మురళీ కృష్ణ నాయుడు, ఏపిఆర్ యస్ ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## 20 రూపాయల కే భోజనం.. విజయవాడ రైల్వే స్టేషన్ లో స్పెషల్ కౌంటర్

- ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చిన ఐఆర్ సీటీసీ
- జనరల్ బోగీ నిలిచే చోట ఏర్పాటు చేసిన అధికారులు
- వేసవి పూర్తయ్యే వరకూ స్పెషల్ కౌంటర్ ఉంటుందని వెల్లడి




**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** వేసవి సందర్భంగా ప్రత్యేక రైళ్లతో పాటు విజయవాడ రైల్వే అధికారులు స్పెషల్ భోజనమూ అందిస్తున్నారు.. ప్రయాణికుల కోసం ఎకానమీ మీల్స్ పేరుతో రూ.20 లకే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తెచ్చారు. దీనికోసం రైల్వే స్టేషన్ లో జనరల్ బోగీలు ఆగే చోట ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు. రూ.20 లకే ఎకానమీ మీల్స్, రూ.50 లకు స్నాక్ మీల్స్ అందిస్తున్నారు. వేసవిలో ప్రయాణికులకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలని ఐఆర్ సీటీసీతో కలిసి ఈ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. జనరల్ బోగీలలో ప్రయాణించే ప్రయాణికుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వేసవి పూర్తయ్యే వరకూ ఈ స్పెషల్ కౌంటర్ ఉంటుందని వివరించారు. ప్రస్తుతానికి ఈ కౌంటర్లను ప్రయోగాత్మకంగా విజయవాడ, రాజమహేంద్రవరం స్టేషన్లలో ఏర్పాటు చేసినట్లు డీఆర్ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ వివరించారు.

# భారీ జన సందోహం మధ్య అట్టహాసంగా యార్లగడ్డ నామినేషన్

- కిక్కిరిసిన గన్నవరం రోడ్లు
- అర్హులందరికీ ఇళ్లస్థలాలు

**గన్నవరం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** నేల ఈనిందా... నింగి పొంగిందా... అన్న నందమూరి తారక రామారావు మాటలు నిజం చేస్తూ గన్నవరంలో భారీ జన సందోహం మధ్య టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. విజయవాడలోని గాయత్రి నగర్ లోని ఇంటి వద్ద నుంచి ఉదయం 9.30 గంటలకు బయలుదేరిన యార్లగడ్డ గన్నవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకునే సరికి మధ్యాహ్నం 2 అయింది. అడుగడుగున జనం నీరాజనాల పలుకుతూ వెంకట్రావు వెంట నడవడంతో గన్నవరం విజయవాడ రహదారి స్తంభించింది. గన్నవరం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు, నాయకులతోపాటు వెంకట్రావు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో గన్నవరం రోడ్లన్నీ కిరిసిపోయాయి. పసుపు కండువాలు ధరించి పసుపు జెండాలు జనసేన జెండాలు చేతబట్టిన జనంతో గన్నవరం పసుపుమయంగా మారింది. ఇసుకేస్తే రాలనంత జనంతో గన్నవరం రోడ్లు కిటకిట లడాయి. ఎండ వేడిని సైతం లెక్కచేయక ప్రజలు భారీ సంఖ్యలో గన్నవరం చేరుకోవడంతో గన్నవరంలో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. అడుగడుగునా అభిమానులు గజమాలలతో యార్లగడ్డ కు స్వగతం పలికారు. భారీ జన సందోహం నడుమ అభివాదం చేస్తూ యార్లగడ్డ ఎన్నికల కార్యాలయంకు చేరుకున్నారు. గన్నవరంలో మునుపెన్నడూ లేనంత భారీసంఖ్యలో జనం తరలిరావటంతో టీడీపీలో జోష్ పెంచింది. గాంధీ బొమ్మసెంటర్లో యార్లగడ్డ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ జగనన్న పాలవెల్లువ పథకం లో పాలు సేకరించే చాకిరీ నుండి డ్వాక్రా మహిళల ను తప్పిస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా రుణ వసతి కల్పించి, కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించి వాటి విక్రయాలను ప్రోత్సహిస్తానని, చేనేత సంఘాలకు పూర్తిస్థాయి సహకారం అందించి వారు తయారు చేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీల వర్షం కురిపించారు. పోలవరం పరివాహక ప్రాంత మెట్ట గ్రామాల ప్రజలు ఎన్నాళ్లు ఇలా ఒకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడతారని ప్రశ్నించిన ఆయన పోలవరం కాలవపై పర్మినెంట్ మోటార్లు ఏర్పాటు చేసి పరివాహక గ్రామాల రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగిస్తానని భరోసా ఇచ్చారు. ఆగిపోయిన బండారుగుడెం వద్ద నుంచి పోలవరం కాలువ-ఏలూరు కాలువ అనుసంధానం పనులు పూర్తి చేసి డెల్టా గ్రామాల రైతుల సాగినీటి ఇబ్బందులు తొలగిస్తామన్నారు. పోలవరం కాలవనీరు మెట్ట గ్రామాల చెరువులకు మళ్ళించి చెరువుల్ని నింపుతామని వివరించారు. బ్రహ్మలింగయ్య చెరువు అంటే గుర్తుకు వచ్చేది మట్టి మాఫియా అని, చెరువు మట్టిమొత్తం అమ్ముకుని కోట్లు గడించారే కానీ దాన్ని రిజర్వాయర్ గా అభివృద్ధి చేసే పనులు నిలిపివేశారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రహ్మలింగయ్య చెరువు రిజర్వాయర్ పనులు చేపట్టి నిర్దిష్ట సమయంలో పూర్తిచేస్తామని వెంకట్రావ్ చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం నుంచి అందే పథకాలు అన్నిటిని అర్హులకే అందించటంతోపాటు నియోజకవర్గంలో ఎక్కువమంది లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు



తీసుకువెళ్లేందుకు ఇప్పటికే ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నానని, తాను రూపొందించిన ప్రణాళికను అమలు చేసి గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుత జెసిబి పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నిటిని ప్రాధా న్యత క్రమంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం లో ఇల్లు లేని పేదలు ఉండ కూడదని తన సంకల్పం అన్న యార్లగడ్డ ఎన్నికల వేళ ప్రతిసారి దొంగ పట్టాలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని, ఇప్పుడు కూడా ఇళ్లపట్టాల పేరుతో నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. ఎన్నాళ్లు ఇలా ప్రజల్ని మోసం చేస్తారని సూటిగా ప్రశ్నించారు.ఇళ్లపట్టాల విషయంలో గన్నవరం ప్రజలారా ఈసారి జాగ్రత్తగా ఉండండి.మోసపోవద్దని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గం లో అర్హులైన 15 వేలమంది పేదలకు ఇళ్ల స్థలాలిస్తామని తెలిపారు. గృహ నిర్మాణ పథకం ద్వారా వారికి ఇల్లు కట్టించి ఇస్తామన్నారు. తనకు దైవభక్తి ఎక్కువని గుళ్ళు కట్టిస్తానే తప్ప కూల్చనని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అందర్నీ భయపెట్టి వేధింపులకు గురిచేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారు. ఎన్నాళ్లు ఇలా భరిస్తారు మీకు అండగా నేను ఉన్నా ఎదురుతిరగండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. అరాచకశక్తులకు మీ ఓటుతో సమాధానం చెప్పాలని, తాను ఎవరినీ వేధించను అక్రమ కేసులు పెట్టనని హామీ ఇచ్చారు.గన్నవరంలో బహుళ జాతి ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాని వెంకట్రావ్ హామీ ఇచ్చారు. దేశంలో ఐటీ అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే ఐటీ అని అదే రీతిగా గన్నవరంలో ఐటీ పరిశ్రమను విస్తరించి, గన్నవరాన్ని ఐటీ కి చిరునామాగా మారుస్తానని హామీ ఇచ్చారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, బీజేపీ నాయకులు ఫణి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి మేలు జరిగేది.. ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే : వడ్డాది గోవిందరావు

● గుడివాడ ముబాకర్ సెంటరులో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది గోవిందరావు (రాజేష్) ఎన్నికల ప్రచారం.. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శిష్టా దత్తు, పార్టీ నాయకులు మధు కృష్ణ, మహిళా కార్యదర్శి దగాని నిచ్చల తదితరులు..



**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది గోవింద రావు గుడివాడ పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక ముబారక్ సెంటర్లో సమావేశం అవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మధు కృష్ణ మాట్లాడుతూ మోడీ గత పది సంవత్సరాలుగా ప్రజల్ని మోసం చేస్తున్నారని మతాల పేరుతో కులాల పేరుతో చిచ్చు పెడుతున్నారని అలాంటి పార్టీని మనం విలువేయాలని అన్ని మతాలు కతీతమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాబట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కేంద్రంలో రాహుల్ గాంధీ గారిని రాష్ట్రంలో షర్మిల గారిని మరియు మన గుడివాడలో నిరాడంబర వ్యక్తి నిరంతర సేవా మూర్తి అయిన వడ్డాది గోవిందరావు గారిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వడ్డాది గోవిందరావు మాట్లాడుతూ మోడీ గారు నోట్ల రద్దు నుండి ప్రజలకి మాటలు చెప్పి మోసం చేస్తున్నారని భారతదేశాన్ని కేవలం ఒక హిందూ దేశంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని మతాల పేరుతో ప్రజలను విడగొట్టడం చేస్తున్నారని అన్నారు. తనపై నమ్మకం ఉంచి తనని గెలిపిస్తే ప్రతి వ్యక్తికి అందుబాటులో ఉంటానని ఏ సమయంలో ఎవరికైనా సరే వారు వీరు అని తేడా కూడా లేకుండా సహాయపడగలరని కోరారు. మహిళా కార్యదర్శి దగాని నిశ్చల మాట్లాడుతూ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అధికారం పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని అవి కేవలం గాలిలో దీపాలని మా మాటలు చెప్పి ప్రజల్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. గుడివాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శిష్టా దత్తు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిందనే కోపంతో ప్రజలు కాంగ్రెస్ని నమ్మలేదని కానీ ఆనాడే కాంగ్రెస్ వచ్చుంటే మనకి రావాల్సిన పథకాలు కేంద్రం నుంచి వచ్చేవని మోడీ మన ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వవలసిన పథకాలు ఇవ్వకుండా ప్రత్యేక హెూదా ఇవ్వకుండా మోసం చేశారని మతాలుకి అతీతం అన్ని కులాలుకి అతీతమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీ కేంద్రాల్లో ఉంటే ప్రతి వ్యక్తికి ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని 9 పథకాలు రాహుల్ గాంధీ గారి విడుదల చేయడం జరిగిందని అవి అందరికీ అందుబాటులో వస్తాయని కాబట్టి కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు వడ్డాది శివకృష్ణ, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కసిరెడ్డి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలకు ఇచ్చిన ఒక్క ఏ ఒక్క హామీ కూడ అమలు చేయలేదు.. దమ్ముంటే ఏం చేశారో బహిరంగంగా చెప్పాలి..

●బి.సీ. సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు





**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక ఏలూరు రోడ్ లోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో బీసీ సంఘాల నాయకుల సమావేశంలో గుడివాడ బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా బీసీ కులాలకు ఇచ్చిన ఒక్క హామీ అయినా ఎమ్మెల్యే కొడాలి నాని అమలు చేశారా.. దమ్ముంటే ఆయన ఏం చేశారు బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల సమస్యలు, హామీలను అమలు చేయమని అడిగినందుకే నన్ను బీసీ సంఘం నుండి తొలగిస్తారా అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీకి భజన చేయడం తన వల్ల కాదని, బీసీ సంఘీయుల సమస్యలు పరిష్కరించడమే తనకు ముఖ్యమన్నారు. బీసీ సంఘీయుల సమస్యలపై గళమెత్తి వాటి పరిష్కారానికి పోరాడినప్పుడే అది సంఘం అవుతుంది తప్ప ఒక పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేస్తే బీసీ సంఘం ఎలా అవుతుందన్నారు. మంచి మనసుతో ప్రతి కమ్యూనిటీతో కలిసి నడుస్తూ వారి ప్రగతి కష్టపడి పనిచేస్తానన్న నమ్మకం కలిగించిన మంచి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. సీనియర్ మాజీ కౌన్సిలర్ నెరుసు చింతయ్య, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, యార్లగడ్డ సుధారాణి బీసీ సంఘాల పెద్దలు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసుకున్న సంఘానికి గుడివాడలో పార్టీ రంగు పులమడం దారుణమన్నారు. బీ.సీ. కులాలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడ అమలు చేయలేదని స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని తీరును నిరసిస్తూ.. వైఎస్సార్ సీ.పీ. కి రాజీనామా చేసి టిడిపిలో చేరిన నరసింహారావును బీ.సీ. సంఘం అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించడం హేయం అన్నారు. గుడివాడ బీ.సీ. సంఘానికి – వైయస్సార్ పార్టీ బీసీ సంఘం అని నామకరణం చేసుకోవాలని ఎద్దేవా చేశారు. ఇక ముందు దారం నరసింహారావు టిడిపి పార్టీతో పాటు, బీ.సీ. సంఘం అధ్యక్షుడుగా కొనసాగుతారనీ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో దారం నరసింహారావు నేతృత్వంలో బీసీ సంఘం కార్యక్రమాలు పట్టణంలో విస్తృతంగా నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ సమావేశంలో మెరుగుమాల బ్రహ్మయ్య (పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్) రాంబాబు, అంగడాల శ్రీనివాసరావు, లోయ శివాజీ, కోడూరు ప్రభు, మసిముక్కు వేణు, సింగవరపు రాధాకృష్ణ, తోట వెంకటేశ్వరరావు, కోలవెన్ను గోపాలకృష్ణ, మజ్జాడ నాగరాజు, మడక అరవింద్, కోవెల శ్రీను బాబు, సూరిబాబు మైనారిటీ సభ్యులు ఎస్.కె. మౌలాలి, ఎస్.కె. రబ్బాని లు పాల్గొన్నారు.

# నూజివీడులో నామినేషన్ వేసిన ఎన్డీఏ అభ్యర్థి పార్థసారధి

● జాతరను తలపించిన పార్థసారధి నామినేషన్ ర్యాలీ

● వైసిపి ప్రభుత్వ పాలన, నూజివీడు సిట్టింగ్ ఎమ్మెల్యే అసమర్థతపై విరుచుకుపడ్డ పార్థసారధి



**నూజివీడు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** నూజివీడులో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి బుధవారం నామినేషన్ వేశారు. నూజివీడు పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు అశేష సంఖ్యలో తరలిరాగా భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలి వెళ్లారు. పార్థసారథి తోపాటు ఏలూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు అట్లూరి రమేష్, పర్వతనేని గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజబాబు, ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు మండల పార్టీల అధ్యక్షులు కార్యకర్తలు పార్థసారథి వెంట నామినేషన్ వేసేందుకు తరలి వెళ్లారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు తమ కులదైవమైన గోమాతకు ప్రదక్షిణలు చేసి నమస్కరించిన అనంతరం ఆర్డిఓ భవాని శంకరి వద్దకు వెళ్లి పార్థసారథి, ఆయన సతీమణితో పాటు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను పై ప్రజలు విరక్తి చెందారని, జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు చెప్పే మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చక పోగా, మూడు రాజధానులు కడతారని ప్రజలను మోసం చేశాడన్నారు. నూజివీడు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రతాప్ అప్పారావు సైతం నూజివీడు అభివృద్ధికి ఏమీ చేయలేదన్నారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతాప్ అప్పారావు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. నూజివీడు నియోజకవర్గంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎందుకు పూర్తి చేయలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. అదేవిధంగా టిడ్కో గృహాలు లబ్ధిదారుల వద్ద నుండి నగదు కట్టించుకుని, బ్యాంకుల ద్వారా రుణాలు పొంది కూడా ఎందుకు పూర్తి చేసి ఇప్పటివరకు గృహాలు లబ్ధిదారులకు ఇవ్వలేదు చెప్పాలన్నారు. వైసిపి ప్రభుత్వం పాలన రాబోయే రోజుల్లో కూడా కొనసాగితే నూజివీడు నియోజకవర్గం వీడుగా మారిపోతుందని పార్థసారథి అన్నారు. నూజివీడులో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువవుతున్నాయని, రోడ్లు అభివృద్ధి చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, నూజివీడులో ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. నూజివీడు ప్రజలు నన్ను ఆదరించే ఒక్కసారి అవకాశం ఇస్తే, నూజివీడును అభివృద్ధి చేసి చూపిస్తానని పార్థసారథి ప్రజలకు వాగ్దానం చేశారు.

**బ్రహ్మరథం పట్టిన అభిమానులు, కార్యకర్తలు..** నూజివీడులో పార్థసారథి నామినేషన్ వేసేందుకు బయలుదేరిన క్షణం నుండి జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు అడుగడుగున పార్థసారధికి బ్రహ్మరథం పట్టారు. నూజివీడు పట్టణం మొత్తం ఎక్కడ చూసినా ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు జండాలతో రెపరెపలాడింది. టిడిపి కార్యాలయం వద్ద నుండి బయలుదేరిన పార్థసారథి నామినేషన్ ర్యాలీ బస్టాండ్, చిన్న గాంధీ బొమ్మ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, శ్రీనివాస సెంటర్ మీదుగా సాగి పట్టణ సర్కిల్ కార్యాలయం వద్దకు చేరుకుంది. మార్గమధ్యంలో పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పార్థసారథి గాంధీజీ కాళ్లకు మొక్కారు. అనంతరం శ్రీనివాస సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నామినేషన్ వేసేందుకు తరలి వెళ్లారు. నూజివీడు నియోజకవర్గం ప్రజలు తనపై చూపిన ఆధార అభిమానులకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా పార్థసారథి అన్నారు. మీలో ఒకడిగా నూజివీడు అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# ఏఐటియుసి ఆటోనగర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ముసలయ్య, సురేష్‌లు




**ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ఆటోనగర్‌కు చెందిన వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులలో ఏఐటియుసి కమీటి అధ్యక్ష, కార్యదర్శులుగా జి.ముసలయ్య, కె.సురేష్‌లను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని సి.పి.ఐ., ఏఐటియుసి గుడివాడ నియోజకవర్గ కార్యాలయంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌కి చెందిన వివిధ యూనియన్‌లకు చెందిన కమీటి సభ్యులు కమీటి అధ్యక్షుడిగా జి.ముసలయ్య, కార్యదర్శిగా కె.సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సభ్యులు రంజిత్‌కుమార్, బాలు, ధనుష్, సన్నీ, సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్, నానిబాబు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ మీద ఓటేస్తేనే పథకాలు కొనసాగుతాయి..

● చంద్రబాబుకు ఓటేస్తే అన్నీ కత్తిరింపులు.. ముగింపులే.. ●28వరోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం ● గుడ్లవల్లేరు మండలం శేరిదగ్గుమిల్లి.. చిన్న గొన్నూరు గ్రామాల్లో గడపగడప ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని.. ● అడుగడుగునా మంగళ హారతులు.. వీధి వీధిన పూల మాలలతో.. ఎమ్మెల్యే నానికు ఘన స్వాగతం పలికిన ప్రజానీకం..





**గుడ్లవల్లేరు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 28వ రోజుకు చేరుకుంది. గుడ్లవల్లేరు మండలంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని శేరిదగ్గుమిల్లి, చిన్న గొన్నూరు గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ముందుగా శేరిదగ్గుమిల్లి గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్ఆర్సీపీ శ్రేణులు.. ప్రజానీకం గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు.. స్థానికులతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి.. ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ.. రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, అడుగడుగునా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా, పూల మాలల తో ప్రజలు సత్కరించారు. ప్రచారంలో భాగంగా గ్రామా ల్లోని దేవాల యాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని.. క్రైస్తవ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటేస్తే నాడు నేడు కింద మన పిల్లలకు అందుతున్న ప్రతి లబ్ది ఆగిపోతుంది.. చంద్రబాబుకు ఓటేస్తే అన్నీ కత్తిరింపులు.. ముగింపులే.. మనం ఓటేయ డంలో ఏ మాత్రం పొరపాటు జరిగినా పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు.. ఫ్యాన్ మీద ఓటేస్తేనే రాష్ట్రంలో ప్రారంభించిన విప్లవాత్మకమైన కొనసాగుతాయని.. ఫ్యాన్ కు ఓటేస్తేనే.. లంచాలు వివక్ష లేకుండా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చెయ్యాలని.. మీకు ఎవరి వల్ల మంచి జరిగిందో వాళ్లకు మాత్రమే ఓటు వెయ్యాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో గుడ్లవల్లేరు మండల వైసీపీ అధ్యక్షుడు శాయన రవి, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, సీనియర్ వైసీపీ నాయకులు పాలేటి చంటి, జిల్లా వ్యవసాయ కమిటీ సలహాదారు పెన్నేరు ప్రభాకర్ రావు, యువజన విభాగ అధ్యక్షుడు గుదేరవి, మహిళా విభాగ అధ్యక్షురాలు మరియు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత, PACS చైర్మన్ వడ్లమూడి చిన్ని, మండల బూత్ కన్వీనర్ కోటప్రోలు నాగు, శ్రీ కొండాలమ్మవారి దేవస్థాన కమిటీ చైర్మన్ శేషం గోపి, ఎంపీటీసీలు మెరుగు నాగేంద్రం, ముక్కు సోమేశ్వరరావు, పెనుమాల పూర్ణ కవిత, కొడాలి కన్నమ్మ, ఈడే లక్ష్మి, మండ దిలీప్ కుమార్, సర్పంచులు కాలిశెట్టి అర్జున్ రావు, ముత్యాల సాంబయ్య, గోసాల జ్యోతి, కటికల జ్యోతి, వీర్నాల లక్ష్మణరావు, మేడేపల్లి రవికుమార్, గళ్ళ అక్కయ్య, వైస్ సర్పంచ్ కోటప్రోలు శ్రీను, నందం శ్రీనివాసరావు, పోతుల శివనాగులు, జుజ్జురపు రాణి, శేరిదగ్గుమిల్లి, చిన్నగున్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను చిరంజీవి, మంటాడ చలమయ్య, అద్దంకి మధుబాబు, కొడాలి జోజి బాబు, md బషర్తుల్లా, బోగత్తిన శివశంకరరావు, అబ్దుల్ గఫూర్, అద్దంకి కృష్ణ సునీల్, మాజీ సర్పంచ్ యంగల భూషణం, కోటప్రోలు వీర వెంకట నాగేశ్వరరావు (బాబురావు), కోటప్రోలు చలమయ్య, కోటప్రోలు రమణ, కోటప్రోలు కుసుమేశ్వరరావు, కోటప్రోలు శ్రీరామయ్య, కోటప్రోలు శివయ్య, కోటప్రోలు పాండురంగారావు, గంగుమోలు సు బ్బారావు, బేతపూడి సాల్మన్ రాజు, గద్దె అభిషేకం, యంగల జయ రాజు, కోటప్రోలు హరిబాబు, కోటప్రోలు శ్రీను, గుడిసె వెంకటరత్నం, వల్లూరి వేణు, వల్లూరి వెంకటేశ్వరరావు, కోయి అర్జున, కోటప్రోలు సురేష్, కోటప్రోలు రామాంజనేయులు, కోటప్రోలు రంగారావు, కోటప్రోలు పూర్ణచంద్రరావు, గంగుమోలు రాజేష్, గంగమోలు నాగబాబు, గంగమోలు బాబురావు, గంగమోలు వెంకటేశ్వరరావు, గంగమోలు మోహన్ కుమార్, గంగమోలు నాగేశ్వరరావు, గంగమోలు ఏసు, గంగమోలు శ్రీను, గంగమోలు కిషోర్, సాక్షి శ్రీరామ్మూర్తి, బేతపూడి ఆదాం, బేతపూడి డేవిడ్ రాజు, వాసే ప్రకాష్, బేతపూడి చిన్న రూబిన్, బేతపూడి బాబురావు, బేతపూడి ప్రసాద్, ఉచ్చుల నాగయ్య, ఉచ్చుల జయరాజు, ఉచ్చుల అశోక్ కుమార్, బేతపూడి గాబ్రెల్, గాజుల భద్రయ్య, కోటప్రోలు శ్రీను, కోటప్రోలు రామకృష్ణ, కోటప్రోలు వెంకటేశ్వరరావు, సందు ఈశ్వరరావు, సందు సురేష్ కుమార్, వల్లూరి శ్రీను, కుప్పాల మునేంద్ర రావు, కోటప్రోలు సుబ్బారావు, కోటప్రోలు దేవ జగన్మోహన్రావు, కోటప్రోలు కనకేశ్వరరావు, కోటప్రోలు కృష్ణారావు, గాజుల రంగ, కోటప్రోలు శివరాంకృష్ణ, గాజుల ఏసు, కోటప్రోలు రామాంజనేయులు, కోటప్రోలు కొండయ్య, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# యార్లగడ్డ గెలుపు గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చారిత్రక అవసరం

● టిడిపి సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ● గన్నవరంలో నామినేషన్ సందర్భంగా యార్లగడ్డకు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందజేసిన "ఆళ్ళ"





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రాబోయే శాసనసభ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఘనవిజయం సాధించాలని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఈరోజు ఉదయం విజయవాడ రూరల్ మండలం నుంచి నామినేషన్ వేయడానికి ర్యాలీగా వస్తున్న గన్నవరం నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును టిడిపి సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు గన్నవరంలోని హెచ్.సి.ఎల్ క్రాస్ రోడ్డు వద్ద కలిసి స్వామివారి శేషవస్త్రాన్ని అందజేసి అక్షింతలు వేసి ఆశీస్సులు అందచేశారు. ఈ సందర్భంగా గన్నవరం నుంచి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ 6 పథకాలతో పాటు యార్లగడ్డ వెంకట్రావు చేపట్టబోయే సూపర్ 6 పథకాలయిన బ్రహ్మలింగం చెరువు రిజర్వాయర్ గా అభివృద్ధి చెయ్యటం, బందారుగూడెం వద్ద పోలవరం కుడికాలువ నుంచి ఏలూరు కాలువకు అనుసంధానం చేసి గోదావరి జలాలు తరలింపు తదితర పథకాలు పూర్తి కావాలంటే రాబోయే ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించవలసిన చారిత్రాత్మక అవసరం రాజకీయాలకు అతీతంగా గన్నవరం ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి నాయకులు తుమ్మల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ నేతల పేరుతో విధులకు డుమ్మా కొడుతున్న ఉద్యోగుల పై రైతుల ఫిర్యాదు..




**చల్లపల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** యూనియన్ నాయకుల పేరుతో విధుల కు దుమ్మా కొట్టి ఆ శాఖ ఉన్నతాధికారులను, రైతులను ఇబ్బందుల కు గురి చేస్తున్న యూనియన్ నాయకుల పేరుతో కొనసాగుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మొవ్వ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు, ఆశాఖ వున్న తాధికారులకు వినతి పత్రాలను అందజేశారు. మండల కేంద్రం మొవ్వ లోని ప్రభుత్వ పశు వైద్యశాలలో ఎల్.ఎస్.ఏ. గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగిని, అదే వైద్యశాలలోని సహాయ సంచాలకులు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆ శాఖ ఉన్న తాధికారులకు ఈ నెల 12వ తేదీ న ఫిర్యాదు చేయడం జరిగింది. ఈమె ఫిర్యాదు పై ఆ శాఖ జిల్లా ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 19న స్థానిక పశు వైద్య శాల ఆవరణలో డిప్యూటీ డైరెక్టర్(ఏ. హెచ్ ) సి శ్రీనివాసరావు విచారణ నిర్వహించడం జరిగింది. ఈ సంఘటన కు సంబందించి స్థానిక రైతులను కూడా విచారణ అధికారి తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరడం జరిగింది. అలాగే ఫిర్యాదురాలు రైతుల వద్ద నుండి ఈసంఘటన కు సంబందించి వివరాలు తీసుకోవాలని ఆ ఫిర్యాదు లో కోరడం తో విచారణ అధికారులు రైతుల వద్ద నుండి కూడా వివరాలు సేకరించడం జరిగింది. విచారణ సందర్భంగా కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ హాస్పిటల్ కు ఈమె కారణంగా అపఖ్యాతి ఏర్పడుతున్నదనే అభిప్రాయాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో యూనియన్ నేతల పేరుతో ప్రచారం పొందుతున్న నాయకులు వ్యవహరించిన తీరుపై స్థానిక రైతులు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వీరి నిర్వహణ తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. విధులు సక్రమంగా నిర్వహించకుండా ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలు పాటించకుండా యూనియన్ నేతల పేరుతో తప్పులు చేసే ఉద్యోగులకు సహకరిస్తూన్న యూనియన్ నేతలు గా ప్రచారం పొందుతున్న వారిపై విచారణ జరిపి ప్రభుత్వ ఉద్యోగులు సక్రమంగా విధి నిర్వహణ జరిగేలా ఆశాఖ ఉన్న తాధికారులు చర్యలు తీసుకోవాలని చలసాని నాని, మండవ కోటేశ్వరరావు, యార్లగడ్డ దామోదర రావు తాతినేని లీలా కృష్ణ ల తో కూడిన గ్రామ ప్రముఖులు రైతులు ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188